www.vishalabharati.com
epaper:vishalabharati.com
బుధవారం, 08.05.2024
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 207

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక






www.vishalabharati.com
epaper:vishalabharati.com
బుధవారం, 08.05.2024
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 207

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

## మెరుగైన భవిష్యత్తుకి ఇండియాకు ఓటేయండి
### కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



సార్వత్రిక ఎన్నికల ప్రచారం వాడీవేడిగా సాగుతున్న క్రమంలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ వీడియో సందేశం విడుదల చేశారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు విపక్ష ఇండియా కూటమి పార్టీలు కట్టుబడి ఉన్నాయని చెప్పారు. విద్వేషాన్ని, అబద్ధాలు తిరస్కరించాలని, మెరుగైన భవిష్యత్తు కోసం ఇండియాకు ఓటువేయాలని ఓటర్లను కోరారు. బీజేపీ పాలనలో నిరుద్యోగం, మహిళలపై నేరాలు, కొన్ని వర్గాలపై వివక్ష తీవ్ర స్థాయికి చేరుకుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఎట్టి పరిస్థితుల్లో అధికారాన్ని పొందడమే బీజేపీ, ప్రధాని మోదీ లక్ష్యమని మిగతా 2లో





# కేసీఆర్, కేటీఆర్ పవర్ లేకుండా ఉండలేకపోతున్నారు

- రైతు భరోసా ఆపాలని బీఆర్ఎస్ కుట్ర
- పదేండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది
- కేసీఆర్ వరంగల్ కు చేసిందేంటి?
- సీఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

వరంగల్ తూర్పు సభను విజయవంతం చేసినందుకు కొండా దంపతులకు ధన్యావాదాలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 17 సార్లు పార్లమెంట్ ఎన్నికలు జరిగాయని, పీవిని ప్రధాని చేసిన ఘటన ఓరుగల్లుకు ఉందన్నారు. ఈ ప్రాంతం తెలంగాణ ఉద్యమనికి ఊపిరిపోసింది, కేసీఆర్ పాలనలో వరంగల్ అభివృద్ధి కుంటుపడిందన్నారు. జూన్ 30తారీఖు వరకు వరంగల్ కు 3 కోట్ల నిధులు ఇస్తామని, మే9 తేది లోపు ప్రతి రైతుకు నగదు ఖాతాల్లో వేస్తామని, కేంద్ర ఎన్నికల సంఘంకు ఫిర్యాదు చేసింది మీరు కాదా అని ఆయన అన్నారు. 2018 ఎన్నికల సమయంలో రైతు బంధు నిధులూ వేయలేదా అని ఆయన వ్యాఖ్యానించారు. అప్పుడు ఎందుకు అడ్డుకోలే అని, ఎన్నికల సంఘం నాకు నోటీసులు ఇచ్చిందన్నారు.

అంతేకాకుండా..'ఏది ఏం అయిన రైతు ఖాతాల్లో నగదు జమ చేస్తా 9 వ తేదిన అమర వీరుల స్తూపం వద్ద ముక్కు నెల రాకేందుకు సిద్ధంగా ఉండు కేసీఆర్. 10ఏళ్లలో వరంగల్ కు చేసింది ఏం లేదు. 100రోజులు కుడా అధికారంలేకుండా ఉండాలేకపోతున్నారు తండ్రి కొడుకులు. కేసీఆర్ కు పదవి అనేది కల... 10 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది. 500 గ్యాస్ ఇచ్చింది కాంగ్రెస్, నీళ్ళు నిధులు నియమాకాలు తెలంగాణ ఉద్యమం టాగ్ లైన్, కానీ 10ఏళ్లలో కేసీఆర్ ఉద్యోగాలు ఇవ్వాలనే, గంజాయి డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నావు, కేసీఆర్ కు బుద్ధి ఉంటే అసెంబ్లీ లో చర్చకు రావాలి.. ప్రతిపక్ష నేతగా, మోడీ రాష్ట్రానికి అన్యాయం చేశాడు. కేసీఆర్ చరిత్ర హీనుడుగా మిగులుతాడు, 7లక్షల కోట్ల అప్పును మోపింది మీరు కాదా కేసీఆర్, వరంగల్ ను ఒక గొప్ప నగరంగా తీర్చిదీదుతాం, మాదిగాల వర్గీకరణ చేయాలి అంటే లోక్ సభ లో కొట్లాడాలి, కావాలి కడియం కావ్య ను గెలిపించుకోవాలి, బీజేపీ అభ్యర్థి అనకొండ కాదా, చీకటి ఒప్పందం ప్రకారం భాజపా లో ఆరూరికి టికెట్ ఇచ్చారు, మోడీ వరంగల్ ప్రజలకు సమాధానం చెప్పి... వరంగల్ లో అడుగు పెట్టాలి, మోడీ 10ఏళ్లలో వరంగల్ కు చేసింది ఏం లేదు, బీజేపీ నాయకులకు వాత పెట్టాలి, నమో అంటే.. నమ్మించి మోసం చేసే వాడు, అవినీతి పరులను జైలుకు పంపుతా అని చెప్పే... మోడీ.. ఆరూరికి ఎలా టికెట్ ఇచ్చారు, భవిష్యత్ లో కొండా మురళీ కి కుడా అవకాశం కల్పిస్తాం, వరంగల్ తూర్పు లో కడియం కావ్య కు భారీ మెజారిటీతో గెలిపించాలి, ఆ బాధ్యతను కొండా మురళీధర్ రావు కి అప్పజేపున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## 10 సీట్లు ఇస్తే.. ఆరు నెలల్లో కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు

- బీజేపోళ్లు హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చేస్తారు
- కిషన్ రెడ్డి అంబర్‌పేటకు ఒక్క రూపాయి అయినా తెచ్చిండా
- బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే ఐతే కవిత జైలుకెళ్ళేదా
- తెలంగాణకు గులాబీ జెండానే శ్రీరామరక్ష
- ఎన్నికల్లో కుర్‌కురే పార్టీకి, కిరికిరి పార్టీకి బుద్ధిచెప్పాలి
- పజ్జన్నకు 50 వేల మెజార్టీ ఇవ్వండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ కోసం పేగులు తెగే దాకా కొట్లాడే బీఆర్ఎస్ పార్టీ ఒక దిక్కు ఉంటే.. కుర్ కురే బీజేపీ పార్టీ ఒక దిక్కు, కిరికిరి కాంగ్రెస్ పార్టీ ఇంకో దిక్కు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కుర్‌కురే పార్టీకి, కిరికిరి పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అంబర్‌పేటలో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. జూన్ 2 తర్వాత బీజేపోళ్లు కచ్చితంగా హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం మార్చేస్తారని అన్నారు. హైదరాబాద్ మీద వాళ్లకు పట్టుదొరకట్లేదని.. అందుకే ఢిల్లీని చేసినట్లు హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. మిగతా 2లో

## హాసన్ సెక్స్ రాకెట్ కేసును సీబీఐతో విచారణ చేయాలి
### జేడీఎస్ అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి హెచ్డీ కుమారస్వామి

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



హాసన్ సెక్స్ రాకెట్ కేసును సీబీఐతో విచారణ జరిపించాలని జేడీఎస్ అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి హెచ్డీ కుమారస్వామి డిమాండ్ చేశారు. హాసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అశ్లీల వీడియోలతో కూడిన 25 వేల పెన్ డ్రైవ్‌లను కావాలనే రాష్టవ్యాప్తంగా సర్క్యులేట్ చేశారని ఆరోపించారు. ఈ మేరకు కుమారస్వామి బెంగళూరులో విలేకరుల మిగతా 2లో



## సింగిల్ హ్యాండ్‌కి ఓటు వేయండి

- ఆర్ఆర్ఆర్‌ని గెలిపించండి
- సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్
- కమాన్ ఖమ్మం అంటూ వెంకీమామ సందడి వివరాలు 2లో
- ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి

## బీజేపీకి బిగ్ షాక్

- ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటన
- చిక్కుల్లో హరియాణా బీజేపీ సర్కారు వివరాలు 2లో

## ఈఏపీసెట్ షురూ

తొలిరోజు 60 వేల మంది హాజరు వివరాలు 2లో







## ప్రశాంతంగా మూడో దశ పోలింగ్

- పశ్చిమ బెంగాల్‌లో అక్కడకక్కడ హింస
- అస్సాంలో అత్యధికంగా 74.86 శాతం పోలింగ్
- మహారాష్ట్రలో అత్యల్పంగా 53.63 శాతం పోలింగ్
- ఓటు వేసిన ప్రధాని మోడీ, అమిత్ షా, ప్రహ్లాద్ జోషి

**విశాల భారతి,నేషనల్ బ్యూరో:**

పశ్చిమ బెంగాల్‌లో చెదురుమదురు హింసాత్మక సంఘటనలు మినహా లోక్‌సభ ఎన్నికల మూడవ దశ పోలింగ్ మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. 11 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 93 లోక్‌సభ నియోజకవర్గాలలో జరిగిన ఎన్నికలలో 61.45 శాతం పోలింగ్ నమోదైంది. అస్సాంలో అత్యధికంగా 74.86 శాతం పోలింగ్ నమోదు కాగా తరువాతి స్థానంలో 73.93 శాతంతో పశ్చిమ బెంగాల్ మిగతా 2లో

## భాగ్యనగరం తడిసిముద్ద హైదరాబాద్‌లో భారీ వర్షం

- ఫుల్ ట్రాఫిక్ జామ్
- పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది
- కరీంనగర్‌లో కూలిన టెంట్లు.. సీఎం సభ వాయిదా
- అకాల వర్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- వర్షం ఎఫెక్ట్ తో అతలాకుతలం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ నగరంలో పలుచోట్ల మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో అల్లాడుతున్న నగరవాసులకు వరుణిడి రాక ఉపశమనం కలిగించింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో వేసవి తాపం నుంచి ప్రజలకు ఊరట కలిగింది. దాదాపు గంటసేపు వర్షం కురవడంతో రహదారులు జలమయం కాగా, డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి. పలు చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సికింద్రాబాద్, మారేడుపల్లి, చిలకలగూడ, బోయిన్‌పల్లి, ఆల్వాల్, ప్యారడైజ్, ప్యాట్నీ, ఎల్బీనగర్, మిగతా 2లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# ప్రశాంతంగా మూడో దశ పోలింగ్



మొదటిపేజీ తరువాయి

నిలిచింది. మహారాష్ట్రలో అత్యల్పంగా 53.63 శాతం పోలింగ్ నమోదు కాగా 56.01 శాతం ఓటింగ్ శాతంతో బీహార్ కొంత మెరుగ్గా ఉంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు చాలాచోట్ల ముగిసింది. మూడవ దశ ఎన్నికలలో మొత్తం 17.24 కోట్ల మంది ఓటర్లు ఉండగా వీరిలో 8.39 కోట్ల మంది మహిళలు. గుజరాత్‌లోని 25 లోక్‌సభ స్థానాలలో 55.22 శాతం ఓటింగ్ శాతం నమోదైనట్లు ఎన్నికల కమిషన్ అధికారి ఒకరు తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పోటీ చేస్తున్న గాంధీనగర్ నియోజకవర్గంలో ప్రధాని నరేంద్ర మోడీ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అమిత్ షా అహ్మదాబాద్‌లో ఓటు వేశారు. కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా(గుణ), మాన్సుఖ్ మాండవీయ(పోర్బందర్), పరషోత్తమ్ రూపాల(రాజ్‌కోట్), ప్రహ్లాద్ జోషి(ధార్వాడ్), ఎస్‌పి సింగ్ బఘేల్(ఆగ్రా) నుంచి బరిలో దిగారు. ఉత్తర్ ప్రదేశ్‌లో ములాయం సింగ్ యాదవ్ కుటుంబ సభ్యులు పలువురు సమాజ్‌వాది అభ్యర్థులు గా పోటీలో ఉన్నారు. 10 స్థానాలలో 55.13 శాతం ఓటింగ్ నమోదైంది. తన భార్య డింపుల్ యాదవ్ పోటీ చేస్తున్న మెయిన్‌పురి నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌లను లూటీ చేయడానికి బిజెపి కార్యకర్తలు ప్రయత్నించారని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులను పోలీసు స్టేషన్లలో బంధించారని ఆయన తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో 66.87 శాతం పోలింగ్ నమోదైంది. దాద్రా, నగర్ హవేలీ, దామన్ అండ్ దయ్యూలో 65.23 శాతం, గోవాలో 72.52 శాతం, కర్నాటకలో 66.05 శాతం, మధ్యప్రదేశ్‌లో 62.28 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఇసి తెలిపింది. పశ్చిమ బెంగల్‌లోని నాలుగు నియోజకవర్గాలలో అక్కడక్కడ హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ముర్షిదాబాద్, జాంగిపూర్ స్థానాలలో టిఎంసిబిజెపి, కాంగ్రెస్‌సిపిఎంకూటమి కార్యకర్తలు పరస్పరం ఘర్షణ పడ్డారు. ముర్షిదాబాద్‌లో అత్యధికంగా 76.49 శాతం ఓటింగ్ నమోదు కాగా.. మాల్దాహా దక్షిణ్‌లో 73.68 శాతం, మాల్దాహా ఉత్తర్‌లో 73.30 శాతం, జాంగిపూర్‌లో 72.13 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ హింస, ఓటర్లకు బెదిరింపులు, పోలింగ్ ఏజెంట్లపై దాడులకు సంబంధించి టిఎంసిబిజెపి, కాంగ్రెస్‌సిపిఎం కూటమి కార్యకర్తలు వేర్వేరుగా పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఉదయం 9 గంటల లోపే ఇసికి 182 ఫిర్యాదులు అందగా వీటిలో అత్యధికం ముర్షిదాబాద్, జాంగిపూర్ నియోజకవర్గాల నుంచే ఉన్నాయి. ఉత్తర్ ప్రదేశ్‌లోని ఆగ్రాలో 51.53 శాతం పోలింగ్ నమోదు కాగా ఆన్లాలో 54.73 శాతం, బుదౌన్‌లో 52.77 శాతం, బరేలీలో 54.21 శాతం, ఎటాలో 57.07 శాతం, ఫతేపూర్ సిక్రీలో 54.93 శాతం, ఫిరోజాబాద్‌లో 56.27 శాతం, హత్రాస్‌లో 53.54 శాతం, మెయిన్‌పురిలో 55.88 శాతం, సంభల్‌లో 61.10 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఇసి తెలిపింది. యుపిలోని కొన్ని చోట్ల రిగ్గింగ్ జరిగినట్లు ఇసికి ఫిర్యాదులు అందాయి. తమకు రోడ్డు వేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చనందుకు నిరసనగా బుదౌన్లోని ధోరన్‌పూర్ గ్రామస్తులు పోలింగ్‌ను బహిష్కరించారు. తమ సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువచ్చేందుకు ఫిరోజాబాద్‌లోని మూడు గ్రామాల ప్రజలు కూడా పోలింగ్‌ను బహిష్కరించారు. కర్నాటకలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, మాజీ ముఖ్యమంత్రి బిఎస్ ఎడియూరప్ప, ఆయన కుమారులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బివై విజయేంద్ర, షిమోగ లోక్‌సభ అభ్యర్థి బివై రాఘవేంద్ర, కోడళ్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కర్నాటకలో పోలింగ్ విధి నిర్వహణలో ఉన్న ఇద్దరు అధికారులు గుండెపోటుతో మరణించినట్లు ఇసి వర్గాలు తెలిపాయి. గుజరాత్‌లోని అమ్రేలీ జిల్లాలో ఒక పోలింగ్ బూత్ వద్ద డ్యూటీలో ఉన్న కౌశిక బబరియా అనే 45 ఏళ్ల పోలింగ్ అధికారిణి కూడా గుండెపోటుతో మరణించారు. మహారాష్ట్రలోని బారామతి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్‌సిపి(శరద్ పవార్) అభ్యర్థిగా పోటీ చేస్తున్న శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలెకి ప్రత్యర్థిగా బరిలో ఉన్న ఎన్‌సిపి(అజిత్ పవార్) అభ్యర్థిని, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బాలెగావ్‌లోని పోలింగ్ బూత్ వద్ద శరద్ పవార్‌కు సాంప్రదాయ హారతితో మహిళలు స్వాగతం పలికారు. అస్సాంలోని నాలుగు నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్‌లో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి బిశ్వ శర్మ, తన భార్య రినికి భుయాన్ శర్మ, కుమార్తె సుకమ్య శర్మతో కలసి బారత్‌పేట లోక్‌సభ స్థానంలోని అమిన్‌గావ్‌లో ఓటు వేశారు. మొత్తం 543 లోక్‌సభ స్థానాలలో మొదటి రెండు దశలలో 189 స్థానాలకు ఓటింగ్ పూర్తి కాగా మంగళవారం మూడవ దశలో 93 స్థానాలలో పోలింగ్ జరిగింది. మిగిలిన నాలుగు దశలు మే 13, మే 20, మే 25, జూన్ 1న ఎన్నికలు జరుపుకుంటాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

మెరుగైన భవిష్యత్తుకి

# ఇండియాకు ఓటేయండి

మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. అందరితో కలిసిపోవడం, చర్చలు జరపడాన్ని ఆ పార్టీ తోసిపుచ్చుతోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రధానమైన హామీ దేశాన్ని ఐక్యంగా ఉంచడమేనని, రైతులు, యువత, మహిళలు, అణగారిన వర్గాల అభివృద్ధి దిశగా తమ నిర్ణయాలు ఉంటాయని సోనియా వివరించారు. మరోవైపు ఎన్నికల సంఘం విడుదల చేసిన డేటాలో వ్యత్యాసాలపై గళమెత్తాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రతిపక్షాలను కోరారు. రాజ్యాంగాన్ని, అతిపెద్ద ప్రజాస్వామ్య సంస్కృతిని కాపాడాలనే ఏకైక లక్ష్యం మేరకు ఈసీ విడుదల చేసిన డేటాలోని వ్యత్యాసాలపై అభ్యంతరం తెలపాలన్నారు. ఈ మేరకు ఖర్గే ప్రతిపక్షాలకు లేఖ రాశారు. ఆ లేఖను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంతోపాటు రాజ్యాంగాన్ని కాపాడేందుకు చేస్తున్న పోరాటమే లోక్‌సభ ఎన్నికలని ఖర్గే చెప్పారు. మొదటి 2దశల పోలింగ్ శాతాన్ని 11రోజుల తర్వాత వెల్లడించటం దేశచరిత్రలో మొదటిసారి అన్నారు.

# 10 సీట్లు ఇస్తే.. ఆరు నెలల్లో కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు

మొదటిపేజీ తరువాయి



దాన్ని అడ్డుకోవాలంటే బీఆర్ఎస్ పార్లమెంట్‌లో కచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇవి ప్రధాని ఎన్నికలు కదా? బీఆర్ఎస్ గెలుసుడు ఏమీ అవసరమని కొందరంటున్నారని తెలిపారు. గతంలో కూడా ఇట్లనే మాట్లాడారని. కానీ ఐదుగురు ఎంపీలతో కేసీఆర్ తెలంగాణ తెచ్చారని గుర్తుచేశారు. ఢిల్లీ మెడలు, కాంగ్రెస్ మెడలు వంచేది కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణకు గులాబీ జెండానే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఐదేళ్లలో కిషన్ రెడ్డి అంబర్‌పేటకు ఒక్క రూపాయి అయినా తెచ్చిండా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఒక్క గుడి కట్టిండా, బడి కట్టిండా? ఆయనకు ఎందుకు ఓటు వేయాలని నిలదీశారు. ఈ సారి బీజేపీ 400 సీట్లు అంటోంది. మళ్లీ బీజేపీకి ఓటు వేస్తే పెట్రోల్, డిజీల్ ధరలు రూ. 400 అవుతుందని.. సిలిండర్ ధరను ఐదు వేలు చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. మీకు ఓటు ఎందుకు వేయాలని అడిగితే మేము గుడి కట్టినం అని అంటున్నారని..మరి కేసీఆర్ యాదాద్రి కట్టలేదా అని ప్రశ్నించారు. ఒక్క యాదాద్రి మాత్రమే కాదు.. ఆధునిక దేవాలయాలైన కాళేశ్వరం సహా ఎన్నో రిజర్వాయర్లు కట్టిండని తెలిపారు. గుడి కట్టుడే కారణమైతే కేసీఆర్‌కు ఎన్ని ఓట్లు వేయాలని ప్రశ్నించారు. సికింద్రాబాద్‌లో బీజేపోళ్లే కిషన్ రెడ్డి హటావో.. సికింద్రాబాద్ బచావో అంటున్నారని కేటీఆర్ తెలిపారు. ఇక్కడ 2014, 2018 లో బీజేపోళ్లను ఓడించింది బీఆర్ఎస్సే అని గుర్తుచేశారు. బీజేపీ తీస్ మార్ ఖాన్లు అని చెప్పుకునేటోళ్లను కూడా 2023లో బీఆర్ఎస్సే ఓడించిందని తెలిపారు. కాంగ్రెసోళ్లు సిగ్గులేకుండా బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అంటూ ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మా చెల్లెలు, కేసీఆర్ కుమార్తె 50 రోజులుగా జైల్లో ఉంది.. బీజేపీతో మాకు దోస్తీ ఉంటే మా చెల్లెలు జైల్లో ఉండేదా? అని అడిగారు. 2014 లో బడేభాయ్.. 2023 లో చోటా భాయ్ మోసం చేసిండని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపిస్తే జిల్లాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు నమ్మి మోసపోయారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా అబద్ధాలు చెప్పుకుంటూ తిరుగుతున్నాడని విమర్శించారు. ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలు అమలైనయ్ అంటూ రేవంత్ రెడ్డి హోర్డింగ్‌లు పెట్టుకున్నాడని మండిపడ్డారు. ఆడబిడ్డలకు లక్షన్నర తులాల బంగారం బాకీ ఉన్నావ్.. ఇయ్యకపోతే నీ లగ్గం చేస్తారని మండిపడ్డారు. మహిళలకు రూ. 2500 చొప్పున ఇచ్చామని రాహుల్ గాంధీ చెబుతున్నాడని.. మరి వచ్చినయా అని కేటీఆర్ ప్రశ్నించారు. వృద్ధులకు రూ. 4 వేలు అన్నాడు.. ఉన్న 2 వేలు కూడా ఎగగొట్టిండని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే టీవీల ముందు ఫ్యామిలీతో చూసే పరిస్థితి లేదని పేర్కొన్నారు. నేను లంకెబిందెలు ఉన్నాయనుకొని వచ్చినా అంటాడు. దొంగలు కదా లంకెబిందెల కోసం తిరిగేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గలీజ్ మాటలు మాట్లాడుతున్నాడని.. పేగులను మెడల వేసుకుంటా అంటున్నాడని.. జేబుల కత్తెర పెట్టుకొని తిరుగుతా అంటున్నాడని మండిపడ్డారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండే అని అనుకునేటోళ్లు మే 13న కారు గుర్తు మీద ఓటు వేయాలని కేటీఆర్ సూచించారు. 1012 సీట్లను బీఆర్ఎస్‌కు అప్పగిస్తే.. ఆరు నెలల్లోనే కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారని చెప్పారు. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరిలో మనమే గెలుస్తున్నామని పేర్కొన్నారు. అంబర్‌పేటలో పజ్జన్నకు 50 వేల మెజార్టీ రావాలని కోరారు. 24 ఏళ్లుగా కేసీఆర్‌తో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న పజ్జన్నను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# సింగిల్ హ్యాండ్ కి ఓటు వేయండి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అమ్మా.... అక్క... బాబూ.. తాతా... చెల్లి.... తమ్ముడూ ఈవీఎంలో మూడో నెంబర్ "గుర్తుం"దా...! అదేనండి మన హస్తం గుర్తు. మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో మన ఆర్ఆర్ఆర్ కి ఓటు వేసి గెలిపించండి అంటూ సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పేర్కొన్నారు. ఖమ్మంలోని మయూరి సెంటర్ నుంచి పాత బస్టాండ్, జెడ్పీ సెంటర్, పాత కలెక్టరేట్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్ వరకు రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రోడ్ షో నిర్వహించారు. మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి, అభ్యర్థి ఆర్ఆర్ఆర్ పాల్గొన్న ఈ రోడ్ షోలో వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...! అక్కడ భద్రాచలంలో శ్రీ రాముడు... ఇక్కడ ఖమ్మంలో రఘురాముడు... అలాంటి రఘురాముడికి ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. అందరికీ "గుర్తుం"ది...! కదా...మే 13..! ఆ రోజు ఈవీఎంలో మూడో నెంబర్ హస్తం గుర్తుకు వేయండి. ఓటు వేయడం మన బాధ్యత... మన హక్కు.... అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఇప్పటికే రఘురాం రెడ్డి కోడలు అయిన ఆశ్రిత (వెంకటేశ్ పెద్ద కుమార్తె) హస్తం గుర్తుకు ఓటు వేయాలంటూ ఇంటింటికీ తిరుగుతూ అభ్యర్థిస్తున్నారు. అపార్టుమెంట్లలో ఆత్మీయ సమ్మేళనాలకు హాజరవుతున్నారు. మహిళలతో సరదాగా ఫొటోలు దిగుతూ కాంగ్రెస్ను గెలిపించాలని కోరుతున్నారు. రఘురాం రెడ్డితో కలిసి ప్రచారానికి వెళ్తున్న ఆమె ప్రత్యేక ఆకర్షణ నిలుస్తున్నారు. ఖమ్మం ప్రజలకు తమ కుటుంబం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ ఉందని, ఎంపీగా కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే ఖమ్మం నియోజకవర్గానికి మరింత లబ్ధి చేకూరుతుందని చెబుతున్నారు.

# బీజేపీకి బిగ్ షాక్

విశాలభారతి,నేషనల్ బ్యూరో:

చండీగఢ్ లోక్‌సభ ఎన్నికలు కొనసాగుతోన్న సమయంలోనే హరియాణాలో భాజపా ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. నాయబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని ప్రభుత్వానికి ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు మద్దతు ఉపసంహరించుకున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటిస్తామని వెల్లడించారు. వీరి నిర్ణయంతో భాజపా ప్రభుత్వం చిక్కుల్లో పడినట్లు అయ్యింది.

'ప్రభుత్వానికి మా మద్దతు ఉపసంహరించుకుంటున్నాం. కాంగ్రెస్‌కు మద్దతు తెలియజేస్తాం. రైతులకు సంబంధించిన అంశాలతోపాటు ఇతర సమస్యల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని రోహతక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు సోంబిర్ సాంగ్వాన్, రణధీర్ గొల్లెన్, ధరంపాల్ గోండర్‌లు పేర్కొన్నారు. హరియాణా మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్ భాన్‌ల సమక్షంలో ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు ఈ ప్రకటన చేశారు.


## సీఎం రాజీనామా చేయాలి..

'90 మంది సభ్యులున్న హరియాణాలో అసెంబ్లీలో ప్రస్తుత సభ్యుల సంఖ్య (మాజీ ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, మరో స్వతంత్ర ఎమ్మెల్యే రంజిత్ చౌతాలా ఇటీవల రాజీనామాలతో) 88కు పడిపోయింది. భాజపాకు మాత్రం 40 మంది సభ్యుల బలం ఉంది. పది మంది ఎమ్మెల్యేలు ఉన్న జేజేపీ, ఇతర స్వతంత్రులతో తొలుత భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ, ఆ తర్వాత జేజేపీ మద్దతు ఉపసంహరించుకోగా.. మరికొంత మంది స్వతంత్ర ఎమ్మెల్యేలు ప్రభుత్వం నుంచి వైదొలిగారు. దీంతో నయాబ్ సింగ్ ప్రభుత్వం మైనార్టీలో పడింది. అందుకే ఆయన తక్షణమే రాజీనామా చేయాలి' అని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్ భాన్ పేర్కొన్నారు

# వెంకట్రామిరెడ్డి డబ్బు కోసం రాజకీయాలకు రాలేదు

- ఆయన దగ్గర బోలెడు డబ్బుంది
- మోడీ, రఘునందన్ రావు గ్యాస్ కొడుతున్నారు
- దుబ్బాకలో చెల్లని రూపాయి మెదక్ లో చెల్లుతదా?
- మెదక్ ప్రచార సభలో సీఎం కేసీఆర్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



కాంగ్రెస్ మోసాల నుంచి రాష్ట్రాన్ని కాపాడాలన్నా, నదుల నీళ్లు దక్కించుకోవాలన్నా, కరెంటు మనది మనకు రావాలన్నా, బీఆర్ఎస్ ఎంపీలు గెలవాలని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఎంపీలు గెలిస్తేనే అందర్నీ కాపాడగలరని పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కేసీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావంతుడు, తెలివితేటలు ఉన్నవాడు, రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ అయిన వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. వెంకట్రామిరెడ్డి డబ్బుల కోసం, స్వార్థం కోసం రాజకీయాల్లోకి రాలేదని, మెదక్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రేమతో వచ్చారని స్పష్టం చేశారు. మెదక్ బీజేపీ అభ్యర్థి నూటికి నూరు అబద్ధాలు మాట్లాడతారని కేసీఆర్ విమర్శించారు. మోదీది ఎంత గ్యాసో.. రఘునందన్‌రావుది కూడా అంతే గ్యాస్.. అందులో ఏ అనుమానం లేదని అన్నారు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డి చేతిలో ఆయన 55 వేల ఓట్లతో చిత్తు చిత్తుగా ఓడిపోయిండని గుర్తు చేశారు. దుబ్బాక అసెంబ్లీకే చెల్లని రూపాయి మెదక్ పార్లమెంటులో చెల్లుతదా అని ప్రశ్నించారు. రఘునందన్‌రావును తుక్కుతుక్కుగా ఓడగొట్టి బుద్ధి చెప్పాలని కోరారు. మీరు ఇష్టమైన హామీలు ఇచ్చి మోసం చేస్తే.. నమ్మడానికి ఎడ్డోల్లం కాదని చెప్పాని స్పష్టం చేశారు. తెలంగాణ మళ్లొకసారి పిడికిలి బిగించి పోరాటానికి దిగాలని పిలుపునిచ్చారు. తాను కూడా మెదక్ జిల్లా బిడ్డనే అని కేసీఆర్ తెలిపారు. మెదక్ ప్రాంత అభివృద్ధి కోసం ఏం చేసిన్నో మీ అందరికీ తెలుసన్నారు. ఘనపురం ఆనకట్టను ఏ విధంగా బాగు చేసినమో మీకు తెలుసు. హల్దీ వాగు మీద ఎన్ని చెక్‌డ్యామ్‌లు కట్టినమో మీకు తెలుసు. అని అన్నారు. ఈ ఎన్నికల్లో ఒక విద్యావంతుడు, తెలివితేటలు ఉన్నవాడు, రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ అయిన వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఆయన డబ్బుల కోసం రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. ఆయనకు ఆల్రెడీ పదవి కూడా ఉందని.. ఎమ్మెల్సీగా పనిచేస్తున్నాడని తెలిపారు. ఇవాళ కేసీఆర్ వెంబడి ఉండి.. కేసీఆర్‌తో పాటు తెలంగాణ అభివృద్ధి చేయాలని.. మెదక్ తనకు ప్రేమ ఉన్న ప్రాంతం కాబట్టి.. మూడు జిల్లాలకు కలెక్టర్‌గా పనిచేసిన అనుభవం ఉంది కాబట్టి, నా తెలవితేటలు ఉపయోగించి ఈ జిల్లాకు ఉపయోగపడాలని.. హరీశ్‌రావుకు అండదండగా ఉండాలని, వెంకట్రామిరెడ్డి వచ్చిండు తప్ప ఆయన స్వార్థం కోసం కాదని స్పష్టం చేశారు. వంద కోట్ల రూపాయలతో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులందరికీ సాయం చేస్తానని చెప్పారని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి బ్రహ్మాండమైన కల్యాణ మండపాన్ని కట్టిస్తానని మాట ఇచ్చిండని అన్నారు. ఎన్నికల ముందు ఏ అభ్యర్థి కూడా ఇలాంటి హామీలు ఇవ్వరని అన్నారు. ఆయనకు డబ్బు ఉంది, తెలవితేటలు ఉన్నాయి.

# హాసన్ సెక్స్ రాకెట్ కేసును సీబీఐతో విచారణ చేయాలి

మొదటిపేజీ తరువాయి



సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'సమాజంలో జరగకూడని ఒక హేయమైన సంఘటనపై నేను ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్నా. ఏప్రిల్ 21న రాష్ట్రవ్యాప్తంగా అశ్లీల వీడియోలతో కూడిన పెన్ డ్రైవ్ను పోలీసు అధికారులు సర్క్యులేట్ చేశారు. వాటిపై బెంగళూరు రూరల్, మండ్యలో ఫిర్యాదు చేసినా పోలీసులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. హాసన్ సెక్స్ రాకెట్పై విచారణ జరుపుతోంది స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్) కాదు సిద్ధరామయ్య ఇన్వెస్టిగేషన్ టీమ్, శివకుమార్ ఇన్వెస్టిగేషన్ టీమ్. సిట్ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తుందని మొదట భావించా. సిట్ అధికారులు డీకే శివకుమార్, సిద్ధరామయ్య ఏజెంట్లుగా పనిచేస్తున్నారు. ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను రాష్ట్ర మంత్రివర్గం నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలి" అని హెచ్డీ కుమారస్వామి అన్నారు.

## 'హాసన్ సెక్స్ రాకెట్ కేసు సీబీఐకి'

హాసన్ సెక్స్ రాకెట్ కేసు కోసం డీకే శివకుమార్ రూ.3040 కోట్లు ఖర్చు చేసినట్లు ఓ ఆడియో ఉందని కుమారస్వామి అన్నారు. తమకు సిట్పై నమ్మకం లేదని, అందుకే హాసన్ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. హాసన్ సెక్స్ రాకెట్లో డీకే శివకుమార్ కుట్ర ఉందని ఆరోపించారు. ప్రస్తుతం ప్రజ్వల్ రేవణ్ణ ఎక్కడ ఉన్నారో తనకు తెలియదని, ఆయనను వెనక్కి తీసుకురావాల్సిన బాధ్యత కర్ణాటక ప్రభుత్వం, సిట్పై ఉందని నొక్కి చెప్పారు. ప్రజ్వల్ రేవణ్ణ ఎక్కడున్నారో నాకు తెలియదు. ఎన్నికల ప్రచారంలో నేను బిజీగా ఉన్నాను. హెచ్‌డీ దేవెగౌడ కుటుంబాన్ని కించపరిచేందుకు, నాశనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర జరుపుతోంది. ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక ఆరోపణలు, పెన్ డ్రైవ్లో అశ్లీల వీడియోల గురించి మాకు ముందే తెలిసి ఉంటే ఆయనకు హాసన్ ఎంపీ టికెట్ ఇచ్చేవాళ్లం కాదు. హాసన్ సెక్స్ రాకెట్పై బీజేపీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చెప్పలేను. అది ఆ పార్టీ ఇష్టం. దేశంలో ఇలాంటి ఘటన జరగకూడదనేది నా అభిప్రాయం.' అని కుమారస్వామి తెలిపారు.

## రేవణ్ణకు దక్కని ఊరట

మహిళ అపహరణ కేసులో అరెస్టై సిట్ అదుపులో ఉన్న కర్ణాటక మాజీ మంత్రి హెచ్ డీ రేవణ్ణ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను ప్రజాప్రతినిధుల కోర్టు తిరస్కరించింది. హెచ్ డీ రేవణ్ణను సిట్ అధికారులు మహిళ కిడ్నాప్ కేసులో మే 4న అరెస్ట్ చేశారు. ఆయనను విచారణ కోసం నాలుగు రోజులపాటు మే 8వరకు సిట్ కస్టడీకి అనుమతిస్తూ సంబంధిత ప్రత్యేక న్యాయస్థానం ఆదివారం ఉత్తర్వులిచ్చింది. ఈ నేపథ్యంలో రేవణ్ణ ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసినా ఊరట లభించలేదు

# ప్రజ్వల్ రేవణ్ణను దేశం దాటించి..

- మాలాంటి వారిని అరెస్టు చేయడం అన్యాయం
- ఇది ప్రజలంతా గుర్తించాలి
- ఈనెల 14వ తేదీ దాకా జ్యుడిషియల్ కస్టడీ
- ఎమ్మెల్సీ కవిత

విశాలభారతి,నేషనల్ బ్యూరో:



ప్రజ్వల్ రేవణ్ణ వంటి వారిని దేశం దాటించారు.. మాలాంటి వారిని అరెస్టు చేయడం చాలా అన్యాయం అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ఈ విషయం అందరూ గమనించాలని కోరుతున్నానని కవిత సూచించారు. మంగళవారంతో కవితకు జ్యుడిషియల్ కస్టడీ ముగియడంతో ఆమెను మంగళవారం కోర్టులో హాజరు పరిచారు. కవితకు ఈ నెల 14వ తేదీ దాకా జ్యుడిషియల్ కస్టడీ పొడిగించింది కోర్టు. ఈ సందర్భంగా కవిత కోర్టు హాలు నుంచి బయటకు వస్తూ పై వ్యాఖ్యలు చేశారు. జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్ స్కాండల్ వ్యవహారం కర్ణాటకలో రాజకీయ దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రచారం మొత్తం సెక్స్ స్కాండల్ చుట్టూనే తిరిగింది. ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) బెంగళూరులోని బసవనగుడిలో గల మాజీ ఎమ్మెల్యే, ప్రజ్వల్ తండ్రి రేవణ్ణ ఇంట్లో సోమవారం తనిఖీలు నిర్వహించి కొన్ని వస్తువులను స్వాధీనం చేసుకొంది. మరోవైపు ప్రజ్వల్ స్వదేశానికి త్వరలో తిరిగి రావొచ్చనే అంచనాల నేపథ్యంలో బెంగళూరు విమానాశ్రయం వద్ద భద్రత సిబ్బంది అప్రమత్తం అయ్యారు.

# ఈఏపీసెట్ షురూ

## తొలిరోజు 60 వేల మంది హాజరు

విశాలభారతి,స్టేట్ బ్యూరో :


ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ తదితర కోర్సుల్లో అడ్మిషన్లు నిర్వహిస్తున్న టీఎస్ ఈఏపీసెట్ పరీక్ష మంగళవారం మొదలైంది. తొలిరోజు అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ విద్యార్థులకు పరీక్ష జరిగింది. మార్నింగ్ సెక్షన్ లో మొత్తం 33,500 మందికి గానూ 30,288 (90.41%) మంది అటెండ్ అయ్యారు. మధ్యాహ్నం సెషన్ లో 33,505 మందికి గానూ 30,571 (91.24%) మంది హాజరయ్యారు. ఏపీ నుంచి 9,213 మంది హాజరుకావాల్సి ఉండగా, 7686 మంది అటెండ్ అయ్యారు. బుధవారం కూడా అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ స్టూడెంట్లకే ఎగ్జామ్ జరగనున్నది. కాగా, ఉదయం జేఎన్టీయూలో హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ లింబాద్రి, సెక్రెటరీ శ్రీరామ్ వెంకటేశ్, జేఎన్టీయూ వీసీ కట్టా నర్సింహారెడ్డి, రెక్టర్ విజయకుమార్ రెడ్డి, ఎప్ సెట్ కన్వీనర్ డీన్ కుమార్ తదితరులు తదితరులు పరీక్షా కోడ్ ను రిలీజ్ చేశారు. ఎప్ సెట్ తొలిరోజు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 7గంటల నుంచే సందడి మొదలైంది. 9గంటల వరకూ వచ్చిన విద్యార్థులను సెంటర్లలోకి అధికారులు అనుమతించారు.

# భాగ్యనగరం తడిసిముద్ద
# హైదరాబాద్‌లో భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి

కాప్రా, సుచిత్ర జీడిమెట్ల, మలక్‌పేట, ఎర్రగడ్డ, అమీర్‌పేట, యూసఫ్‌గూడ, ముషీరాబాద్, చిక్కడపల్లి తదితర ప్రాంతాల్లో రోడ్లపైకి వరదనీరు చేరింది. మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్‌లో రోడ్లపై భారీగా వర్షం నీరు చేరడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. రాయదుర్గం బయోడైవర్సిటీ నుంచి ఐకీయా వరకు, ఖాజాగూడ చౌరస్తా నుంచి డీపీఎస్ వరకు వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఐటీ కారిడార్‌లో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పలు చోట్ల చెట్లు విరిగి పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం, ఈదురు గాలుల వల్ల పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.



### తెలంగాణలోని పలు జిల్లాల్లో..

తెలంగాణలోని పలు జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఉమ్మడి కరీంనగర్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, ములుగు జిల్లాలో పలు చోట్ల ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మానుకొండూర్, హుజూరాబాద్, పెద్దపల్లి, మల్యాల, పెగడపల్లి, వేములవాడలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, మంగపేట, ములుగు జిల్లాలోని ఏటూరునాగారం, తాడ్వాయి మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది.

### సీఎం సభ వాయిదా

సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనాల్సిన కాంగ్రెస్ జనజాతర సభకోసం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టెంట్లు కుప్పకూలాయి. ఈదురుగాలుల ధాటికి కుర్చీలు చెల్లాచెదురయ్యాయి. ఆ సమయంలో టెంట్ల కింద కార్యకర్తలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. వర్షం కారణంగా సీఎం సభ వాయిదా పడింది.

### అకాల వర్షా లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

తెలంగాణలో అకాల వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్, పోలీసు, విద్యుత్ అధికారులతో సమీక్షించారు. వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ స్తంభాలు కూలిన చోట తక్షణం పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో రహదారులపై నిలిచిన నీటిని తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### వర్ష బీభత్సానికి కొట్టుకుపోయిన ధాన్యం

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మండలాల్లో భారీ ఈదురుగాలులు వీచాయి. హుస్నాబాద్, వేములవాడ, జూలపల్లి గన్నేరువరంలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. కరీంనగర్‌తో పాటు హుజురాబాద్‌లో ఒక్కసారిగా ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్లో భారీ వర్షానికి వ్యవసాయ మార్కెట్లోని ధాన్యం కొట్టుకుపోయింది.

### నేలరాలిన మామిడికాయలు

వ్యవసాయ మార్కెట్లో కురిసిన అకాల వర్షం నీటి నిల్వ ఉండటంతో కొంత మేరకు ధాన్యం కొట్టుకుపోయింది. రామడుగు, గంగాధర, కొడిమ్యాల, బోయినపల్లి మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనూ అకాల వర్షానికి ధాన్యం రాశులు తడిసి రైతులు నష్టపోయారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ వర్షం పడింది. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో వడగళ్ల వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల విక్రయించడానికి తెచ్చిన ధాన్యం తడిసి ముద్దయింది. ఈదురు గాలుల తాకిడికి మామిడికాయలు రాలిపోయాయి. కోత దశకు వచ్చిన వరి పంట దెబ్బతింది. ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి మండలాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వాన కురిసింది.

## అవినీతి.. కాంగ్రెస్ డీఎన్ఏలో ఉంది

### ఉగ్రవాదం, నక్సలిజం పెరగడానికి కారణం ఆ పార్టీనే: రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ

విశాలభారతి,స్టేట్ బ్యూరో :



అవినీతి అనేది కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందని రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ విమర్శలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధికార ప్రతినిధులు, సోషల్ మీడియా టీంతో మంగళవారం సమావేశం నిర్వహించారు. కాగా ఈ మీటింగ్ కు రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, రాష్ట్ర సంస్థగత ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ హాజరయ్యారు. ఎన్నికల సమాయత్తం, బూత్ కమిటీలు, బూత్ స్థాయిలో చేయాల్సిన పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ మీటింగ్ అనంతరం భజన్ లాల్ శర్మ మీడియాతో మాట్లాడారు. యూపీఏ హయాంలో ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుచేయలేదని ఆయన విమర్శించారు. దేశంలో అవినీతి, ఉగ్రవాదం, నక్సలిజం, విభజనవాదం పెరగాడినికి కారణం కాంగ్రెస్సేనని ధ్వజమెత్తారు. జూన్ 4న కాంగ్రెస్ సహా విపక్ష కూటమి నేతలకు ఓటమి తప్పదని ఆయన జోస్యం చెప్పారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న మోడీ

- రాజ్ భవన్ లో బస
- నేడు వేములవాడ, వరంగల్ లో ప్రచారం
- నేడు రాత్రి అమిత్ షా రాక
- రేపు భువనగిరిలో సభ

విశాలభారతి ,స్టేట్ బ్యూరో :



ప్రధాని మోడీ అనుకున్న షెడ్యూల్ కంటే ముందే తెలంగాణకు చేరుకున్నారు. మంగళవారం రాత్రి 8:10 గంటలకు ఆయన బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి రాజ్ భవన్ కు వచ్చారు. మంగళవారం రాత్రి అక్కడే బస చేశారు. కాగా లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన వేములవాడ, వరంగల్ లో ప్రచారం నిర్వహించాల్సి ఉంది. కాగా బుధవారం ఉదయం ఆయన 9:25 గంటలకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వేములవాడకు బయలుదేరుతారు. 10 గంటలకు రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోనున్నారు. అనంతరం వేములవాడ బైపాస్ సమీపంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు హాజరవుతారు. 10:30 నుంచి 11:15 వరకు పబ్లిక్ మీటింగ్ లో మోడీ ప్రసంగిస్తారు. ఈ పబ్లిక్ మీటింగ్ ముగిశాక నేరుగా అక్కడి నుంచి హెలికాప్టర్ లో ఉదయం 11:30కి బయలుదేరుతారు. 11:55 గంటలకు వరంగల్ కు చేరుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 12:15 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు మామునూరు విమానాశ్రయం సమీపంలో నిర్వహిస్తున్న సభకు ఆయన హాజరై ప్రసంగించనున్నారు. ఇదిలా ఉండగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా షెడ్యూల్ లోనూ మార్పులు చోటు చేసుకున్నాయి. బుధవారం రాత్రికే అమిత్ షా హైదరాబాద్ కు చేరుకుంటారు. 9న ఉదయం 9 గంటలకు భువనగిరిలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ తరుపున ప్రచారం చేస్తారు. కాగా వాస్తవానికి ఆయన 9న చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి తరుపున ప్రచారం చేయాల్సి ఉండగా దాన్ని మార్చుకున్నారు.




## పార్లమెంటు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కీలకం

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అపార్టీ మండల అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గం స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు టిడిపి అధ్యక్షులు కందారపు కృష్ణ చారి విచ్చేసి వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎంతో మంది నాయకులను తయారుచేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో గెలుపోటములను నిర్ణయించే పాత్ర తెలుగుదేశం పార్టీ అని, మునుగోడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ చెక్కుచెదరదనీ, గ్రామ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయాలని పార్టీనీ అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ, భువనగిరి పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఎండి షరీఫ్,కార్యదర్శి జి గోవర్ధన్, వేణుగోపాల్ రెడ్డి, గోశిక చక్రపాణి, నాంపల్లి మండల అధ్యక్షులు పార్వతమ్మ, మునుగోడు మండల అధ్యక్షులు ఆంటోనీ, మర్రిగూడెం మండల అధ్యక్షుడు దోమల వెంకన్న, గట్టుప్పల్ మండల అధ్యక్షుడు గడ్డం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు సమయంలో జాగ్రత్తగా ఉండాలి

- కన్జ్యూమర్ రైట్స్ ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి
- అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తాం
- నేషనల్ కన్జ్యూమర్ రైట్ కమిషన్ స్టేట్ చైర్మన్ వల్దాస్ చంద్రశేఖర్ గౌడ్



ముషీరాబాద్,విశాలభారతి:

మార్కెట్లో ఏదైనా వస్తువులు కొనుగోలు చేసే సమయంలో వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని నేషనల్ కన్జ్యూమర్ రైట్ కమిషన్ స్టేట్ చైర్మన్ వల్దాస్ చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. మంగళవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశం జరిగింది. వినియోగదారులు ప్రజలు కన్జ్యూమర్ రైట్స్ గురించి తెలుసు కున్నప్పుడే ప్రశ్నించ గలుగుతామని తెలిపారు. ఈ మధ్యకాలంలో మార్కెట్లో అనేక మోసాలు అవకతవకలు జరుగుతున్నాయని వీటి పట్ల జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కన్జ్యూమర్ రైట్స్ గురించి తెలుసుకోవాలని అందుకు గాను అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ప్రతి ఒక్కరు హాజరై రైట్స్ తెలుసుకొని పదిమందికి ఉపయోగపడాలని కోరారు. ఈ సమావేశంలో కుమ్మరి శ్రీకాంత్, వినోద్ కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ కూలిపోవడం ఖాయం

### బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



త్వరలోనే కాంగ్రెస్ సర్కార్ కూలిపోవడం ఖాయమని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. జూన్ 4వ తేదీ తర్వాత కాంగ్రెస్ కనుమరగువుతుందని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు జక్రాన్‌పల్లిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఎన్నికల హామలు అమలు చేయని రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని అన్నారు. మోదీతోనే దేశంలో సుస్థిర పాలన సాధ్యమని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. భారత ముస్లింలకు బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇస్తే.. ఏడాదిలో జక్రాన్‌పల్లి ఎయిర్‌ఫోర్టు పూర్తి చేస్తామని తెలిపారు.



## బిఆర్ఎస్ లో చేరిన బాతరాజు శంకర్

**విశాల భారతీ,భువనగిరి:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన బాతరాజు శంకర్ బీజేపీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ కు శ్రీ రామారక్ష అని అన్నారు. శంకర్ మాట్లాడుతు ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేష్ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్,రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## అల్లూరి స్పూర్తితో మతోన్మాద బీజేపీ ని ఓడిద్దాం

- పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి

**మునగాల, విశాలభారతి:** అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం (PYL) ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా PYL జిల్లా ప్రధాన కార్యదర్శి దరావత్ రవి పాల్గొని మాట్లాడుతూ మన్యం వీరుడు, గెరిల్లా పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలకులపైన, పోలీస్ స్టేషన్ ల పైన మెరుపు దాడులు చేసి, ఆయుధాలు గుంజుకొని, ప్రజలను సాయుధం చేసి గెరిల్లా పోరాటానికి నాంది పలికాడని కొనియాడారు. స్వతంత్ర పోరాటంలో యువకిశోరాలు గెరిల్లా పోరాటానికి, సాయుధ పోరాటానికి ప్రాణ త్యాగాలకు సిద్ధపడి బ్రిటిష్ వారిని తరిమి కొట్టారని అన్నారు. ఈ దేశానికి స్వతంత్రం సాధించామని చెప్పుకుంటున్నప్పటికీ బ్రిటిష్ కాలం నాటి దోపిడీ, పీడనలు నేటికీ కొనసాగుతున్నాయని, 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఈ దేశ ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, ఆకలి దప్పులు, నిరుద్యోగం, నిరక్షరాస్యత, పేదరికం అసమానతలు కొనసాగుతున్నాయని వివరించారు. నేటి బీజేపీ దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసి, ప్రజలపై పన్నుల భారం, ధరల భారం మోపి, ప్రజల మౌలిక సమస్యలను పట్టించుకోకుండా, కులం పేరుతో, మతం పేరుతో, భాష పేరుతో, ప్రాంతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఫాసిస్ట్, మతోన్మాద విధానాలతో దేశ ప్రజలను వంచిస్తుందని అవేదన వ్యక్తం చేశారు. ఈ దేశ ప్రజల పైన, ప్రజాస్వామిక వాదుల పైన, ముస్లిం మైనార్టీల పైన దాడులకు తెగబడి, మత విద్వేషాలు సృష్టిస్తుందని విమర్శించారు. ఈ దేశ ప్రజలు బిజెపి విద్వేషపూరిత రాజకీయాల నుంచి బయటపడి మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఓడించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు పొన్నం బ్రహ్మం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు డి సైదా, బి కోటయ్య, యల్లావుల కళింగ రాజు, బూరగొమ్ముల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసి బీజేపీని గెలిపించా

### బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గానుగపాటి సూర్యనారాయణ శర్మ



ముషీరాబాద్,విశాలభారతి:

దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మే 13న జరిగే ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని ఆ పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గానుగపాటి సూర్యనారాయణ శర్మ కోరారు. బిజెపి పార్టీ అభ్యర్థి కిషన్ రెడ్డికి మద్దతుగా మంగళవారం ముషీరాబాద్ లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ఉండాలని ప్రజలు ఫిక్స్ అయ్యారని తెలిపారు. ఎవరి చేతిలో దేశం భద్రంగా ఉంటుందో బడుగు బలహీన వర్గాల ప్రజలు తెలుసుకున్నారని చెప్పారు. దేశంలో మోడీ తీసుకున్న ప్రతిష్ట నిర్ణయాలతో దేశ ప్రజలు మోడీ వైపు చూస్తున్నారని మూడోసారి ప్రధాని కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బాబు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## దయచేసి మా దేశానికి రండి

### భారతీయులకు మాల్దీవుల మంత్రి విజ్ఞప్తి

విశాలభారతి జాతీయం: మాల్దీవులకు వెళ్లే భారతీయ పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఈ క్రమంలో పర్యాటకమే ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న మాల్దీవుల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోంది. భారతీయ పర్యాటకులు ఎక్కువగా లక్షద్వీప్ వెళ్తుండడంతో ఆ దేశ పర్యాటకం దివాళా తీసింది. దీంతో తమ దేశ ఆర్థిక వ్యవస్థకి సహకరించాలని ఆ దేశ మంత్రి ఇబ్రహీం ఫైసల్ భారతీయులకు విజ్ఞప్తి చేశారు. ఇరుదేశాల మధ్య బంధం చారిత్రకమైందని గుర్తు చేశారు. 'మనకు ఓ చరిత్ర ఉంది. కొత్తగా ఎన్నికైన మా ప్రభుత్వం భారత్ తో కలిసి పని చేయాలనుకుంటోంది. మేం ఎప్పుడూ శాంతి, స్నేహపూర్వక వాతావరణాన్ని ప్రోత్సహిస్తాం. మా ప్రభుత్వంతో పాటు దేశ ప్రజలు కూడా భారతీయులకు ఘన స్వాగతం పలుకుతున్నాం.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- **రాముని మొక్కుదాం బిజెపి బీఆర్ఎస్ పార్టీలను తొక్కుదాం**
- **కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్**

**కురవి విశాలభారతి:** బంచరాయితండ గ్రామ పంచాయతీ పరిధి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తాట్యితండా గ్రామంలోని మీట్యి కుంట చెరువులో ఉపాధి హామీ చేస్తున్న కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అత్యంత వేగంగా అభివృద్ధి సాధ్యమని బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచురిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి 100 రోజుల పాలనలో అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఉండబడిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుల పనిచేసి బలరాం నాయక్ గెలుపుకై అందరూ కృషి చేయాలని తెలిపారు. డోర్నకల్ అభివృద్ధి కావాలంటే ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ను గెలిపించుకున్నట్టే అధిక మెజారిటీతో పోరిక బలరాం నాయక్ ను గెలిపించుకోవాలని అన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మే 13 వ తారీకు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బడగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజలో ఉంచే విధంగా అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని పేదలకు అన్ని విధాలుగా సహకరించే పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూర్య నాయక్, యూత్ అధ్యక్షులు లూనావత్ కృష్ణ, నాయకులు లునావత్ సేట్యి, వీరన్న, భాస్కర్, విజ్జు, బాదావత్ సేట్యి, కిషన్, బిక్కు, అప్పారావు గ్రామవాసులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్, బీజేపీకి ఓటు వేయకండి

- **తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి**

**నూతనకల్, విశాలభారతి:** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్, భువనగిరి ఇంచార్జి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ బోనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల గిరిధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్, ఉచిత కరెంట్ వంటి పలు హామీలను నెరవేర్చామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను కేసీఆర్ఆర్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందన్నారు. అందుకే ఆ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో తుక్కుతుక్కుగా ఓడించారని అన్నారు. ఇక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తోందని అన్నారు. కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని, రిజర్వేషన్లను ఎత్తివేస్తారని అన్నారు. ప్రజలను మోసం చేయడానికి బీఆర్ఎస్, బీజేపీ మరోసారి సిద్ధమయ్యాయని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీకి ఓటేస్తే తుంగలో వేసినట్లేనని అన్నారు. రాజ్యాంగం ఉండాలన్నా రిజర్వేషన్లు కొనసాగాలన్నా కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఎంపీటీసీ రామ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, కోష్టన్ జహకీర్, రాజాబహుదూర్, మాజీ ఎంపీటీసీ పుల్లారెడ్డి సీనియర్ నాయకులు బండారి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ తెచ్చే బాధ్యత మీదే!

- **ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల**

**వాజేడు, విశాలభారతి:** మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి మీ ప్రాంత సమస్యలను నేను పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గెలుపు ఎలాగో కాంగ్రెస్ పార్టీదే కానీ మెజార్టీ అత్యధికంగా సాధించాలని ఆయన అన్నారు. పోదాం వీరయ్య తెల్ల వెంకటరావు ఇద్దరు కూడా సమన్వయంతో పనిచేసి భద్రాచలం డివిజన్ లో అన్ని నియోజకవర్గాల కంటే అత్యధిక మెజార్టీ తీసుకురావాలని ఆయన కోరారు. భద్రాచలం నియోజకవర్గం లో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. రైతుల సమస్యలను గుర్తించి అధికారులతో సమీక్షలు నిర్వహించి రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపడతానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా విద్య వైద్య రంగాల్లో ఉన్న సమస్యలు తెలుసుకొని పరిష్కార దిశగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి ఒక్క పార్లమెంట్ సీటు కూడా రాదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మోడీ కుంట పాలెం వాగు ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవడమే కాక స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని తద్వారా స్థానికంగా అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్లో అత్యధిక మెజార్టీ తెచ్చే బాధ్యత మీది ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం

**దేవరుప్పుల విశాలభారతి:** మండల కేంద్రంలోని కొత్తవాడలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆద్వర్యంలో కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలని కొత్తవాడలో ఓటర్లనభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు కాసారపు ధర్మారెడ్డి,తోటకూరి పాండు కృష్ణ, బోనగిరి యాకస్వామి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, ఓడపల్లి రవీందర్, దుద్దుల సత్తయ్య,మొలుగూరి రమేష్,



భూక్య మల్లేష్, ఈదునూరి రాజు, ఉప్పుల ఉప్పలయ్య, పులిగిల్ల వెంకన్న, జక్కుల గంగరాజు, బుర్ర ప్రభాకర్, పులిగిల్ల ఎల్లయ్య,తీగల కొండయ్య, ఆకుల మల్లయ్య, మహేష్, ఐలయ్య, అశోక్ ,యాదయ్య, రమేష్ ,మల్లేష్ ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి ఎర్రబెల్లి ముఖ్య అనుచరుడు

- **ఐక్యంగా పనిచేద్దాం కావ్యను భారీ మెజార్టీతో గెలిపిద్దాం**
- **పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**




**తొర్రూరు, విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూరు మండలం మడిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రధాన అనుచరుడు రామసహాయం కిషోర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. తొర్రూరు మండలంలోని వెలికట్ట శివారు శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల సమక్షంలో మడిపల్లి, కంటయపాలెం, మాటేడు,తొర్రూరుకు చెందిన మాజీ సర్పంచ్ లు గడిల సాయిలు, వేల్పుల అంజలి ఐలయ్య,రావుల అనిల్ రెడ్డి,వెంకటస్వామి,రాగి రాం బ్రహ్మచారి,మడిపల్లి ఉపసర్పంచ్ నలుగురు రామలింగం,బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, పాపిరెడ్డి, నరసింహారెడ్డి, విద్యాసాగర్, వేల్పుల రమేష్, రాములు, హనుమంతు, కృష్ణమూర్తి, నరసింహ నాయక్, బానోత్ సోమేశ్, బానోత్ చందు, కిషోర్, పలువురు వార్డు సభ్యులతో పాటు సుమారు 2000 మంది కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఏ ఎన్నికలు వచ్చినా గెలిచేది నిలిచేది కాంగ్రెస్ పార్టీనేనని, కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరవక ముందే ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ కు క్యూ కడుతున్నారని, గేట్లు తెలిస్తే ఆ పార్టీ నియోజకవర్గం లో ఖాళీ కావడం ఖాయమన్నారు. రాబోయే ఎన్నికలలో ఐక్యతతో కలిసి పనిచేసే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత కొత్త లేకుండా కలిసి పార్టీ బలోపేతం కోసం పని చేయాలన్నారు. రాబోయే రోజుల్లో పాలకుర్తిలో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు దక్కకుండా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలన్నారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యకు పాలకుర్తి నియోజకవర్గం నుండి 50 వేలకు పైగా మెజార్టీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, నాయకులు నరేందర్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, అశోక్ రెడ్డి, యాకూబ్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, దొంగరి శంకర్, మడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమిరెడ్డి,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో బిఆర్ఎస్ ఖాళీ

- **ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయం**
- **రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ**

**కోదాడ, విశాలభారతి:** రాష్ట్రాలలో గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులే ఆ నిధులను సద్వినియోగం చేసుకుంటూ వేరే పార్టీలు మేము నిధులు కేటాయిస్తున్నామని మాయమాటలు చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ అన్నారు. కోదాడ పట్టణంలో బిజెపి జన జాతర సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, చౌడ శ్రీనివాసరెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, మల్లెబోయిన అంజి యాదవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కానీ ఉగ్రవాదుల అరాచకాలుగాని జరగట్లేదంటే కేవలం నరేంద్ర మోడీ నాయకత్వం అని అన్నారు. రాష్ట్రాలలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి అంటే కేంద్ర ప్రభుత్వం నిధులే కారణమని ఆయన అన్నారు.



# బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**చిట్యాల, విశాలభారతి:** పిట్టంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాల తో పిట్టంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ గెలుపు కోసం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంబించారు.ప్రభుత్వ వైఫల్యం ఎత్తిచూపుతూ గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈసం బాబు గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు ప్రభాకర్ రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు తుమ్మల నాగరాజు రెడ్డి మండల కార్మిక విభాగం కార్యదర్శి కొమురెల్లి మోహన్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ సింగిరెడ్డి జంగారెడ్డి, మాజీ మండల సమన్వయ సమితి మెంబర్ జంగిట వెంకటేష్ గ్రామ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సామ మహేందర్ రెడ్డి, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు సింగిరెడ్డి గోపిరెడ్డి సోషల్ మీడియా గ్రామ కార్యదర్శి రుద్రారపు ప్రకాష్ సింగిరెడ్డి బాల్ రెడ్డి బండారు భరత్ రెడ్డి అంతటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

- **కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించండి**
- **కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి, విశాలభారతి**: ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం మంగళవారం ఝాన్సీ రెడ్డి కొడకండ్ల మండలం పాకాల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలను మోసం చేయడానికి బీఆర్ఎస్, బీజేపీ మరోసారి సిద్ధమయ్యాయని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీకి ఓటేస్తే తుంగలో వేసినట్లేనని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను కేసీఆర్ఆర్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందన్నారు. అందుకే ఆ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో తుక్కుతుక్కుగా ఓడించారని అన్నారు. ఇక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తోందని అన్నారు. కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని, రిజర్వేషన్లను ఎత్తివేస్తారని అన్నారు. రాజ్యాంగం ఉండాలన్నా.. రిజర్వేషన్లు కొనసాగాలన్నా కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్, ఉచిత కరెంట్ వంటి పలు హామీలను నెరవేర్చామని అన్నారు. కేంద్రంలో కూడా అధికారంలోకి వస్తే మరెన్నో పథకాలు వస్తాయని అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొడకండ్ల అధ్యక్షుడు, మండల ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామ పార్టీల అధ్యక్షులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీని గెలిపిస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తారు

- **బీఆర్ఎస్ కు ఓటేస్తే బీజేపీకి వేసినట్లే**
- **పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి, విశాలభారతి :** బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆమె రాయపర్తి మండలం కేశవాపురం, ఎర్రకుంట తండా, జింకురాం తండాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టడం బీజేపీ నైజం అని అన్నారు. ఈసారి మోడీ మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని హెచ్చరించారు. ఈ విషయంలో బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన బీఆర్ఎస్ నేతలు ఏ ముఖం పెట్టుకుని మళ్లీ ఓట్లు అడుగుతున్నారని అన్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా, ఐదేళ్లు మంత్రిగా ఉన్న ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని అన్నారు. ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. అందుకే ఈ ఎంపీ ఎన్నికల్లో డాక్టర్ కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హస్తంతోనే అభివృద్ధి సాధ్యం

- **ఎన్నికల ఇంఛార్జి దినేష్**

**చిట్యాల, విశాలభారతి:** హస్తం గుర్తుతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ దినేష్ అన్నారు.భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వెలిమినేడు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని హస్తం గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలని కోరారు. అనంతరం పలువురు నాయకులతో మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ పోతు కాంగ్రెస్ అభ్యర్థి కి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా ఐకమత్యంగా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందని ప్రజలకి తెలుపుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశ్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, మాజీ అధ్యక్షులు బొంతల అంజిరెడ్డి, కొంపెల్లి వెంకట్ రెడ్డి, చీమల వీరేశం యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, చిరుగోని శ్రీశైలం, కాటం సత్తయ్య, ఏనుగు పద్మా రెడ్డి, మల్లేష్, అంశాల సత్య నారాయణ, అంశాల శ్రవణ్ నరసింహా, స్వామి లు పాల్గొన్నారు.



# రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**కోదాడ, విశాలభారతి:** అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకి అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మొగలాయికోట గ్రామంలో ఇంటింటా ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రజలను వేరు చేస్తూ పరిపాలిస్తుందని అన్నారు. మతం పేరుతో రాజకీయం చేసే బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన కుందూరు రఘువీరరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, జెడ్పిటిసి సభ్యురాలు కొణతం ఉమా శ్రీనివాస్, మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి, డేగ కొండయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, రాఘవ రెడ్డి, ఈదుల కృష్ణయ్య, వెంపటి వెంకటేశ్వర్లు, రంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరబాబు, గ్రామ శాఖ భద్రారెడ్డి, లింగా గోపాలరెడ్డి, రంగారావు, చందరావు, శ్రీమన్నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మండుటెండలో ఉపాధి పనులు

- తాటాకులు అడ్డుపెట్టుకొని సేద తీరుతున్న కూలీలు

**నడిగూడెం, విశాలభారతి:** మండుటెండలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న వారికి కనీస సౌకర్యాలు అయిన టెంటు, మంచినీటి సౌకర్యం ఫస్ట్ ఎయిడ్ కిడ్స్ ఏర్పాటు చేయకపోవడంతో ఉపాధి కూలీలు మండిపడుతున్నారు. ఉపాధి కూలీలు పనిచేస్తున్న చోట నిలువ నీడ లేక తాగేందుకు మంచినీరు లేక అలమటిస్తున్నామని తెలిపారు. మండలంలోని బృందావన పురం గ్రామంలో వారం రోజులుగా సుమారు 200 మంది ఉపాధి కూలీలు చెరువు పూడికతీత పనులు చేస్తున్నారని మండుటెండలో చేస్తున్న వారికి అధికారులు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో ఎండ వేడిమి నుండి తట్టుకునేందుకు తాటాకులు అడ్డుపెట్టుకొని ఎండ నుండి సేద తీరుతున్నామన్నారు. ఉపాధి కూలీలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కనీస సౌకర్యాలైన టెంటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన కొంతమంది యువకులు మండల అధికారుల దృష్టికి తీసుకుపోయిన అధికారులు స్పందించడం లేదని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో రోజుకు 200 మందికి పని కల్పించాలని ప్రభుత్వ ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో అది అమలు జరగడం లేదన్నారు. కొద్దిమందికి మాత్రమే పనులు కల్పిస్తున్నారని అది కూడా వారం విడిచి వారం పనులు కల్పిస్తున్నారని ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారు.గతేడాది చేసిన పనులకు కూడా ఇంత వరకు కొంత మందికి బిల్లులు మంజూరు కాకపోవటంతో ఎంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కొన్ని గ్రామాలలో ఉపాధి కూలీలు బిల్లులు పొందాలంటే పోస్ట్ ఆఫీస్ లలో పాన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకురావాలని లింకు పెడుతున్నారని కూలీల ఆరోపిస్తున్నారు.

## బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి

- ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించ రాదు
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు




**సూర్యాపేట, విశాలభారతి:** ఓటు హక్కు వినియోగించుకోవడం ఒక సామాజిక బాధ్యత భావించాలని ఓటర్ల అవగాహన కొరకు బుధవారం ఉదయం 8 గంటలకు సూర్యాపేట పట్టణంలోని మెడికల్ కాలేజీ వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు మోటార్ బైక్ ర్యాలీని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం వెబెక్స్ ద్వారా జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. స్విప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లలలో చైతన్యం తీసుకురావడానికి బైక్ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు వినియోగించుకోవాలని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం మన బాధ్యతని తెలియజేయుట కొరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని కలెక్టర్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీని ప్రముఖ ఆంగ్ల పత్రిక ఇండియన్ ఎక్స్ప్రెస్ వారి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అధికారులు ఎవరు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఉల్లంఘించరాదని, కేటాయించిన ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ వేబెక్స్ ద్వారా తెలిపారు.




## ఫాసిస్ట్ బీజేపీ ని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిద్దాం

**కోదాడ, విశాలభారతి:** అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా కోదాడలో పట్టణంలోని లాల్ బంగ్లాలో ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దరావత్ రవి పాల్గొని మాట్లాడుతూ మన్యం వీరుడు, గెరిల్లా పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలకులపైన, పోలీస్ స్టేషన్ ల పైన మెరుపు దాడులు చేసి, ఆయుధాలు గుంజుకొని, ప్రజలను సాయుధం చేసి గెరిల్లా పోరాటానికి నాంది పలికాడిని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, కుదిరాంబోస్, కర్తార్ సింగ్ శరభ తదితర విప్లవ యువకిశోరాలు సాగించిన పోరాటాల కారణంగానే బ్రిటిష్ పాలకులు ఈ దేశాన్ని వదిలిపోయారని విశ్లేషించారు. స్వతంత్ర పోరాటంలో ఇలాంటి యువకిశోరాలు గెరిల్లా పోరాటానికి, సాయుధ పోరాటానికి, ప్రాణ త్యాగాలకు సిద్ధపడి బ్రిటిష్ వారిని తరిమి కొట్టారని శ్లాగించారు. ఈ దేశానికి స్వతంత్రం సాధించామని చెప్పుకుంటున్నప్పటికీ బ్రిటిష్ కాలం నాటి దోపిడీ, పీడనలు నేటికీ కొనసాగుతున్నాయని, 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఈ దేశ ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, ఆకలి దప్పులు, నిరుద్యోగం, నిరక్షరాస్యత, పేదరికం అసమానతలు కొనసాగుతున్నాయని వివరించారు. నేటి బీజేపీ దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసి, ప్రజలపై పన్నుల భారం, ధరల భారం మోపి, ప్రజల మౌలిక సమస్యలను పట్టించుకోకుండా, కులం పేరుతో, మతం పేరుతో, భాష పేరుతో, ప్రాంతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలతో దేశ ప్రజలను వంచిస్తుందని, కాంగ్రెస్ కంటే దుర్మార్గంగా ఈ దేశ ప్రజల పైన, ప్రజాస్వామిక వాదుల పైన, ముస్లిం మైనార్టీల పైన దాడులకు తెగబడి, మత విద్వేషాలు సృష్టిస్తుందని విమర్శించారు. ఈ దేశ ప్రజలు బిజెపి విద్వేషపూరిత రాజకీయాల నుంచి బయటపడి మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, పివైఎల్ డివిజన్ నాయకులు భూక్యా మురళి, సైదులు, రమేష్, సురేష్, విజయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలమర్రిలో గడపగడపకు కాంగ్రెస్

- కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలి
- జెర్రిపోతుల సందీప్ గౌడ్

**సూర్యాపేట, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలో ని పిల్లలమర్రి గ్రామంలోని 12 వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జెర్రిపోతుల సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెర్రిపోతుల సందీప్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 13 న జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి ఓటు వేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం పేద ప్రజల పక్షాన ఉంటుందని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకో.. దాచుకో అన్న చందంగా వ్యవహరించిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కావాలంటే చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర జానయ్య, జానమి యా, కొట్ల వంశీ గౌడ్, గణేష్ గౌడ్, దొండ చంద్రయ్య, తుటిపల్లి జానయ్య, తదితరులు పాల్గొన్నారు





# హోరెత్తుతున్న నీలం మధు ప్రచారం

- మార్మోగుతున్న జై కాంగ్రెస్-జై నీలం మధు నినాదం
- హస్తం పార్టీ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం
- ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్న కాంగ్రెస్ శ్రేణులు
- జోరుగా సాగుతున్న ర్యాలీలు, రోడ్డు షోలు
- గజ్వేల్ నియోజకవర్గంలో కొనసాగిన ప్రచారం



**పటాన్ చెరు(గజ్వేల్), విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రచారం హోరెత్తుతోంది.. కాంగ్రెస్ జెండాలను పట్టుకుని ఆ పార్టీ శ్రేణులు నీలం మధు గెలుపు కోసం పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో గల్లి గల్లి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. జై కాంగ్రెస్.. జై నీలం మధు నినాదాలు మార్మోగుతున్నాయి.
ప్రచారంలో నీలం మధు దూసుకెళ్తూ అన్ని వర్గాల మద్దతును కూడగడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో నీలం మధు రోడ్ షోలు, ర్యాలీలు జోరుగా సాగుతున్నాయి. ప్రచారంలో భాగంగా మంగళవారం గజ్వేల్ నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారం జోర్దార్ కొనసాగింది. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వంటిమామిడి, తునికి బొల్లారం , ఆర్అండ్ఆర్ కాలనీ, ములుగులో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రచారంలో నర్సారెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు ఎలక్షన్ రెడ్డి ఆకాంక్ష రెడ్డి పాల్గొన్నారు. రోడ్ షోలో భాగంగా మామిడ్యాల్ లో గిరిజన మహిళలతో కలిసి నీలం మధు నృత్యం చేస్తూ అందరిని ఉత్సాహపరిచారు. ప్రచార రథంలో ఎంపీ అభ్యర్థి అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు తమళ్ళి శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు సలీం, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కడపల్ల కృష్ణ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆర్ఆర్ రమేష్ రెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ కుంట్ల లక్ష్మ రెడ్డి, మాజీ ములుగు పీఏసీఎస్ ఛైర్మెన్ పోషిరెడ్డి , మాజీ మండలధ్యక్షుడు శ్రీనివాస్ గుప్త, సీనియర్ నాయకులు ఎడ్ల పోచయ్య, గామిడి భూపాల్ రెడ్డి, బూరం గణేష్ యాదవ్, నర్సాపూర్ మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు నల్ల శ్రీనివాస్, బుడిగే సంజీవులు, తుడుం గోపాల్, న్యాలపల్లి బాబు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

**అందుబాటులో ఉంటా.. అభివృద్ధి చేస్తా..**
**- ఎంపీ అభ్యర్థి నీలం మధు**

అందరికీ అందుబాటులో ఉండి, మెదక్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ములుగు కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ.. స్వర్గీయ ఇందిరాగాంధీ పోటీ చేసిన గడ్డ నుంచి తనకు ఎంపీగా పోటీ చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించిందని తెలిపారు. ఇందిరమ్మ ఈ ప్రాంతానికి అనేక పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధికి బాటలు వేశారని గుర్తు చేశారు. గతంలో అధికారంలో ఉన్న పాలకులు పేదలను పట్టించుకోలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఎంతమందికి డబుల్ బెడ్ రూములు కట్టించిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు భూములు, ఇండ్లు వచ్చాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారెంటీలు అమలవుతున్నాయన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 200 రూపాయల కరెంటు తో పేదలకు మేలు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఎంపీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలోచించి ఓటేయాలని కోరారు.



## పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

**మునగాల, విశాలభారతి:** పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని ఆకుపాముల, నర్సింహాపురం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తాసిల్దార్ ఆంజనేయులు పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాల్సిందిగా వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై అవగాహన కల్పించాలి

- మేడి హరికృష్ణ



**చిట్యాల, విశాలభారతి:** ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లోని ప్రజలందరికీ ఈవీఎం,వీవీప్యాట్లపై అవగాహన కల్పించాలని జిల్లా యువజన సంఘల సమఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎంల అవగాహనపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తూ ఏ గ్రామాన కూడా ప్రజలకు అవగాహన కల్పించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపైన సంబంధిత అధికారులు ప్రత్యేక సర్వే నిర్వహించి ఎన్నికల గడువులోపు ప్రజలకు ఈవీఎంలపై అవగాహన కల్పించాలన్నారు.

## బహిరంగ సభకు తరలిన భాజపా శ్రేణులు



**అనంతగిరి, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల లో భాగంగా కోదాడ పట్టణంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ఆ పార్టీ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామం నుండి ఆ పార్టీ నాయకులు కొలిచలం శ్రీను, ఆలేటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు బిజెపి కార్యకర్తలు ఊరేగింపుతో తరలి వెళ్లారు. నల్లగొండలో బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి గెలుపు ఖాయమని, దేశవ్యాప్తంగా ప్రజలు నరేంద్ర మోడీనే ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని వారు ఈ సందర్భంగా అన్నారు. సభకు తరలి వెళుతున్న ఆటోలను జండా ఊపి ప్రారంభించారు.



## నరసింహకి నివాళులర్పించిన అంతటి పారిజాత

**చిట్యాల, విశాలభారతి:** వెలిమినేడు గ్రామానికి చెందిన దండ నరసింహ వడదెబ్బకు గురై మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం నరసింహ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళుల్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, పిఎసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, కార్యదర్శి చిరగొని శ్రీశైలం, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, మాజీ వార్డు సభ్యులు ఏనుగు పద్మారెడ్డి, అంతటి శోభ, రాజు, గోలి గణేష్, కాటం సత్తయ్య, అంశాల సత్యనారాయణ, పబ్బుగిరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




## మానుకోటలో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తాం

- పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపిద్దాం.
- కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు లునావత్ కృష్ణ నాయక్

**కురవి ,విశాలభారతి:** బంచరాయితండ గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు లునావత్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార రథంతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు లునావత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అయి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తారని కోరారు. అలాగే యువన్యాయం, నారీన్యాయం, శ్రామిక న్యాయం, రైతు న్యాయం, కార్మిక న్యాయం, చేపట్టి దేశంలో పేదరికాన్ని నిర్మూలించే విధంగా కార్యచరణ చేపడతారని అందుకోసమే మన పార్లమెంట్ నియోజకవర్గంలో పోరిక బలరాం నాయక్ ను మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని కోరారు. అదేవిధంగా బలరాం నాయక్ ను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించేందుకు కార్యకర్తలు నాయకులు అందరూ కదం తొక్కాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని సవాల్ విసిరారు. ఈ యొక్క కార్యక్రమంలో బాల్ సింగ్ నాయక్, నాజీ, విజయ, మసూరి, అనిత, తదితరులు గ్రామ వాసులు పాల్గొన్నారు.

## నేలరాలిన మామిడి కాయలు



**అనంతగిరి, విశాలభారతి:** మామిడి రైతుపై ప్రకృతి కన్నెర్ర చేసింది ఈదురు గాలులకు చేతికందే మామిడి కాయలు నేలపాలు కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు.పంట చేతికొచ్చిన సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షం మామిడి రైతులకు నష్టాలు మిగిల్చింది. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో వెంకటేశ్వరరావు అనే రైతు ఎకరం పొలంలో మామిడి సాగు చేస్తున్నారు. గత మూడు రోజులుగా ఈదుల గాలిలకు చేతికొచ్చిన మామిడి కాయలు నేల పాలవడంతో రైతు లబోదిబోమంటున్నారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. అంతంత మాత్రం పండిన పంటలో ఈదురు గాలిల వల్ల చేతికొచ్చిన మామిడికాయలు నేలరాలాయని తెలిపారు.ఒక్కో చెట్టు నుంచి సుమారు 30 కాయలు రాలి నేలపై పడినట్లు రైతు తెలిపారు. ఈ సీజన్లో మామిడి కాపు చాలావరకు తగ్గింది. కొన్ని చెట్లకు కాయలు కూడా కాయలేదు. ఎకరం తోటలో 50 శాతం చెట్లకే కాయలు కాశాయి అన్నారు. ఈదురు గాలిని వల్ల నష్టం జరిగినా తెలిపారు. వెంటనే ఆదుకోవాలని కోరుతున్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం

**దేవరుప్పుల విశాలభారతి:** నీర్మాల గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి ఆద్వర్యంలో బిఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్.సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో కాంగ్రెస్, దేశంలో బిజెపి మెడలు వంచాలంటే బిఆర్ఎస్ రావాలని,మాజీ సిఎం నాయకత్వంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఓటర్లనభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం చేసిన నీర్మాల గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓట్లు మావి సీట్లు మీవా - భీమా నాయక్

- మన ఓట్లు మనమే వేసుకుందాం
- లంబాడి జాతిని గెలిపించుకుందాం

**నల్గొండ, విశాలభారతి :** లంబాడీల జాతిని గెలిపించుకుందామని లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ అన్నారు. నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గుగులోతు భీమా నాయక్ నల్లగొండ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం లంబాడి హక్కుల పోరాట సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మన ఓట్లు మనం వేసుకుందాం లంబాడి జాతి బిడ్డను గెలిపించుకుందామని ముస్లింలను ఆదర్శంగా తీసుకొని, లంబాడి జాతి సోదరులంతా మన ఓట్లు మనమే వేసుకునే విధంగా ఈ ఎన్నికల నుండే మొదలు పెట్టాలని పిలుపునిచ్చారు. గుగులోతు భీమా నాయక్ అనే నేను గత 27 సంవత్సరాలుగా 10శాతం రిజర్వేషన్ అమలు కోసం, తండాల గ్రామ పంచాయతీకై, విద్యార్థుల సమస్యలపై, హాస్టల్ విద్యార్థుల సమస్యలపై, రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, రాజీలేని పోరాటాలు చేసిన నాకు తీన్మార్ మల్లన్నకు చాలా తేడా ఉంది ఆయన ఏనాడు ప్రత్యక్ష పోరాటాలు చేయలేదు, తీన్మార్ మల్లన్న అనే ఊసరవెల్లి బిజెపి పార్టీలో కొన్ని రోజులు, కొన్ని రోజులు సొంత పార్టీని నిర్మించాడు, తన అవసరాల కోసం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి, ప్రభుత్వానికి కొన్ని కోట్ల రూపాయలు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నాడు. పేపర్ బాయ్ గా పనిచేసిన అతను, ఇంత డబ్బులు ఎక్కడి నుంచి వచ్చినయి, పచ్చి అవకాశవాది, స్వార్థపరుడు, అతన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి, రెండుసార్ల ఓటింగ్ వేపించుకొని గత ప్రభుత్వం మోసం చేసింది. పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే కనీసం ఒక్కసారి కూడా నలగొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రులకు ఏనాడు న్యాయం చేసింది లేదని ఇప్పటికైనా పట్టబద్రులారా, నవ సమాజాన్ని నిర్మించే మేధావులారా దయచేసి ఆలోచన చేయండి. తీన్మార్ మల్లన్నను గెలిపిస్తే ప్రభుత్వం చెప్పినట్టు విని, ప్రభుత్వం రాసిచ్చిన కాగితాన్ని చదివి వస్తాడు. అందుకే నా లాంటి ప్రశ్నించే గొంతుక శాసన మండలికి పంపిస్తున్న సబండ వర్గాలకు న్యాయం జరుగుతుందని అని అన్నారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా నాయకులు సైదా నాయక్, కోర్ర శంకర్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పాపావత్ గోపి నాయక్, బానోత్ రాందాస్ నాయక్, విద్యార్థి విభాగం నాయకులు శివ వర్మ నాయక్, మూడ్ లక్ష్మణ్ నాయక్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కమిషన్ ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలి

- జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ విశాలభారతి:** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం, రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ, డేవిడ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల లెనిన్ వత్సల్ టోప్పో వివిధ శాఖల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం మే 13 న నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు పైన సమీక్షించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో ఎఎంఎఫ్ సౌకర్యాలు అయిన లైంటింగ్, ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ, తదితర అంశాల పైన సంబంధిత నోడల్ అధికారుల ద్వారా ఎన్నికల పనులు మే 10 వరకు పూర్తి చెయ్యాలని, ఏర్పాట్ల పైన సర్టిఫికేషన్ తప్పనిసరి చేసి, పంచాయితీ సెక్రటరీ లు, జిల్లా విద్యా శాఖ అధికారి, అంగన్వాడీ కార్యక్తలు, ప్రతి పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే పోలింగ్ అధికారుల విధులు కేటాయించి రిపోర్ట్ కలెక్టరేట్ కి సమర్పించాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితులని సమీక్షించారు. పోలింగ్ కు ముందు చేయవలసిన వెబ్ కాస్టింగ్ తదితర ఏర్పాట్లు, అలాగే పోలింగ్ తర్వాత చేయవలసిన ట్రాన్స్పోర్ట్ తదితర అంశాల పైన చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు, ఎన్నికల నియమావళి ననుసరించి అధికారులతో దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క నోడల్ అధికారి వారి వారికి కేటాయించిన విధులను మరొక్క సారి క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి కంప్లైట్ రాకుండా చూడాలని, ఏదైనా కంప్లైంట్ వచ్చినట్లు అయితే సీరియస్ యాక్షన్ ఉంటుందని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం డేవిడ్ మాట్లాడుతూ.. ఎవియం భద్రత, అలాగే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధి విధానాల ఎన్నికల నోడల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# మల్కాజిగిరి బిఆర్ఎస్ గెలవడం ఖాయం

- కీసరలో గడపగడప ప్రచారం చేసిన బిఆర్ఎస్ ఇంఛార్జి సునీత.

**విశాలభారతి,కీసర** : కీసరలో బిఆర్ఎస్ పార్టీ నేతలు మంగళవారం గడపగడప ప్రచారం చేశారు. మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మ రెడ్డి కోసం ప్రత్యేక దృష్టి సారించారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతి మండలానికి అలాగే మున్సిపాలిటీలో ఎన్నికల కోసం ఒక్క ఇంఛార్జినీ ఏర్పాటు చేశారు.కీసర మండలానికి మహిళా నాయకురాలు సునితని నియమించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ఇటీవల బస్సు యాత్ర ప్రారంభం అయిన రోజు నుండి ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందని అన్నారు. కేసీఆర్ లాంటి నాయకుడు మళ్ళీ రావాలి అంటె రాష్ట్రంలో అత్యధిక ఎంపి సీట్లు గెలవాలని పేర్కొన్నారు. నాయకులు బిఆర్ఎస్ పార్టీని విడిన అంత మాత్రాన కార్యకర్తలు ఏమి తగ్గలేదని తెలిపారు.

మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షుడు గోరెంటి ప్రవీణ్ కుమార్,మండల నాయకులు చినింగని కృష్ణ,అనబోయిన జంగయ్య,నాయకుడు గుర్రం శ్రీధర్ రెడ్డి,కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు చినింగని బాలరాజు,బి అర్ ఎస్ నాయకులు మిట్ట పల్లి రాజు,మెట్టు సత్తి,పందుగ రాజలింగం,రాగుల రఘు,రఫీయుద్దిన్,చెట్టి మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ ను గెలిపించుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కిషన్ నాయక్

**బయ్యారం విశాలభారతి:** జగ్గుతండ గ్రామపంచాయతీ పరిధిలో 34వ బూత్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కిషన్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, హస్తం గుర్తుకే ఓటు వేసి పోరిక బలరాం నాయక్ ను గెలిపించుకోవాలని అన్నారు. పేదల రాజ్యం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని అన్నారు. బలరాముడి గెలుపుకై ప్రతి కార్యకర్త సైనికులుగా పని చేయాలని అన్నారు. ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ శ్రీ కోరం కనకయ్య ఆదేశానుసారం మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్



పార్టీ అభ్యర్థి గౌరవ శ్రీ పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా సైనికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పని చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు గడపగడప తిరుగుతూ ప్రచారం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో బయ్యారం మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఔర్ ఏక్ ధక్కా..కంటోన్మెంట్ లో బీఆర్ఎస్ పక్కా

- శ్రీధర్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి హామీలు అబద్ధాలు.
- ఎమ్మెల్యే ఎమ్ఆర్ఆర్ కంటోన్మెంట్ లో కాంగ్రెస్ కు ఓటమి ఖాయం

**విశాలభారతి,కంటోన్మెంట్ :** ముఖ్యమంత్రి స్థానంలో ఉండి రేవంత్ రెడ్డి అమలుకు నోచుకోని అబద్ధాలే చెబుతున్నారని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. మల్కాజ్ గిరి ఎంపీగా స్థానిక ప్రజలకు ఆయన చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు. హామీలు అమలు చేశామని అబద్ధాలు చెబుతుంటే.. ఆయన ప్రసంగానికి ప్రజల నుంచి స్పందన కరువైందని ఎద్దేవా చేశారు.మరోవైపు పార్టీలు మారి వచ్చిన వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఇస్తే... 30 ఏళ్లుగా ప్రజా సేవలో ఉన్న సాయన్న కుమార్తెకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడం తప్పా అని ప్రశ్నించారు. ఎన్ని కుట్రలు చేసినా కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో నివేదిత గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. మల్కాజ్ గిరిలోనూ గులాబీజెండా ఎగరేసి తీరుతామని రావుల శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం



చేశారు.కాంగ్రెస్ నేతల ఆరోపణలను తిప్పికొట్టారు.

**కంటోన్మెంట్ లో కాంగ్రెస్ కు ఓటమి భయం.**

**- మర్రి రాజశేఖర్ రెడ్డి**

కంటోన్మెంట్ లో కాంగ్రెస్ కు ఓటమి భయం పట్టుకుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు.అందుకే సీఎం రేవంత్ రెడ్డి రెండోసారి ప్రచారానికి వచ్చారని ఆయన విమర్శించారు. కంటోన్మెంట్ లోని ప్రతి ఇంటికీ దివంగత ఎమ్మెల్యే సాయన్న ఏదో ఒక రూపంలో సహాయం అందించారని గుర్తు చేశారు. కంటోన్మెంట్ విలీనం కోసం 1997లోనే సాయన్నే ప్రతిపాదించారని స్పష్టం చేశారు. కంటోన్మెంట్ తో పాటు, మల్కాజ్గిరి ఎంపీ స్థానంలో గులాబీజెండా ఎగరడం ఖాయమని మర్రి రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు.

**బీఆర్ఎస్ కు ప్రజల మద్దతు.**

**- నివేదిత దీమా**

ప్రచారంలో అన్నివర్గాల ప్రజల నుంచి అద్భుత స్పందన లభిస్తోందని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న తెలిపారు.తన గెలుపు కోసం నూత్యం శ్రమిస్తున్న నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. గులాబీశ్రేణులు, కంటోన్మెంట్ ప్రజల ఆశీర్వాదంతో విజయఢంకా మోగిస్తానని నివేదిత ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్నతో పాటు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోక్ నాథ్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, సీనియర్ నాయకులు టీఎన్ శ్రీనివాస్, ఆకుల హరి, పలు వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళానేతలు, ఉద్యమకారులు, సాయన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి,విశాలభారతి :** రాజకీయాలకు అతీతంగా సమాజానికి సేవా చేసే వ్యక్తి లక్షమారెడ్డి గెలుపు కోసం బీఆర్ ఎస్ కార్యకర్తలు పని చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్యకర్తలుకు దిశా నిర్దేశం చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గం నేరేడ్ మేట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల పోలింగ్ బూతు లెవెల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అందరూ కలిసికట్టుగా ఉండి,కష్టపడి పనిచేసి కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి బిఆర్ఎస్కు ఓటు వేసే విధంగా కృషిచేయాలని సూచించారు.ఇలా చేస్తేనే రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు సులభం అవుతుందని స్పష్టం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంబిసి చైర్మన్ మల్కాజిగిరి నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి నంది కంటి శ్రీధర్, స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, రావుల అంజయ్య, కరంచంద్, జీ . కే. హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి, విక్రమ్ వసంత్ నవీన్ బాలరాజ్ దీన్ దయాల్, శంకర్రావు, రాజు, అర్జున్, గబ్రియల్, శోభ, రమా ఉమా, ప్రమీల రుబీనా పద్మ జయమ్మ భవిత నవనీత రేణుక దీపిక నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకోసం సైనికుల్ల పనిచేయాలి

- బండి రమేష్

**విశాలభారతి,కూకట్ పల్లి :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రానున్న ఐదు రోజులు సైనికుల వలె పని చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు.పార్టీ తరఫున మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత విజయానికి కృషి చేయాలని సూచించారు. గత పది రోజులుగా జరిగిన పార్టీ ప్రచార తీరుపై భవిష్యత్ కార్యాచరణ పై కార్యకర్తలతో స్థానిక బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో సమీక్షించారు. పార్టీ విజయానికి కార్యకర్తలు ఇప్పటి వరకు నిర్వహించిన ప్రచారం ఒక ఎత్తు అయితే, నేటి నుండి ఎన్నికల రోజు వరకు నిర్వహించే ప్రచారం మరో ఎత్తు అని స్పష్టం చేశారు. ఇదే ఊపుతో దూకుడుగా కార్యకర్తలు ముందుకు సాగించాలని రమేష్ సూచించారు. ప్రత్యర్థి పార్టీలకు దీటుగా అంతకుమించి ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ



కార్యక్రమాలను ప్రతి ఇంటికి గడపగడపకు చేరేలా చూడాలన్నారు. ఓటర్ మనసును చూరగొనాలన్నారు బుధవారం పార్లమెంట్ అభ్యర్థి సునీత ఫతేనగర్, బేగంపేట డివిజన్లో పాదయాత్ర ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారనితెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.





# బీఆర్ఎస్ కార్యకర్తల్లో బూస్ట్ నింపుతున్న ఎమ్మెల్యే

- మర్రి రాజశేఖర్ రెడ్డి
- బూత్ స్థాయి మీటింగ్ తో మల్కాజిగిరిలోదూకుడు

**విశాల భారతి,మల్కాజిగిరి:** బూత్ స్థాయి కార్యకర్తల్లో ఉత్సహంను నింపి ఎన్నికల్లో ఎంపీ గెలుపుకు కృషి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. మౌలాలి డివిజన్ రాయల్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల పోలింగ్ బూతు స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. మాజీ సీఎం కెసిఆర్, మాజీ మంత్రి కే టీ ఆర్ సూచనలు,దిశా నిర్దేశం తో ఎన్నికల్లో గెలిచేందుకు ముందుకు సాగాలని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలుపొందించాలని కోరారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి బిఆర్ఎస్కు ఓటు వేసే విధంగా కృషి చేసినట్లయితే రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు సులభం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంబిసి చైర్మన్ నంది కంటి శ్రీధర్,రావుల అంజయ్య, జే ఏ సి వెంకన్న, , అమీనుద్దీన్, సత్య నారాయణ, భాగ్యానంద్, వంశీ ముదిరాజ్, బుద్ధి నరసింహ, ఉస్మన్ , ఇబ్రహీం, ఆది నారాయణ, రాజశేఖర్, గోళికార్ శైలెందర్, దినేష్, దుర్గేష్, కిరణ్ కుమార్, మహమ్మద్ సదిక్ , మహేష్ , మారుతి ప్రసాద్ , జోగు శ్రీనివాస్, నవాబ్, రాజు, శ్రీనివాస్ , ప్రవీణ్ గౌడ్, ఇర్ఫాన్, హయత్, సమీర్ , ఉషా శ్రీ, రాణి గౌడ్, షాహీన్ బేగం, గాయత్రీ, అన్నమ్మ, పద్మ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**నకిరేకల్, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ అన్నారు. నకిరేకల్ పట్టణంలోని పాత ఎస్సీ కాలనీలో భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి జరుగుతుందని, మత రాజకీయం చేసే బిజెపి ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని మరిచి అవినీతిని పెంచిపోషించిందని అన్నారు.







# మతసామరాస్యానికి ప్రతిక ఈద్ మిలాప్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పాల్గొన్న సిరాజ్ ఉర్ రెహమాన్, అల్లమా అహ్మద్

**పటాన్ చెరు,విశాలభారతి:** ఈద్ మిలాప్ కార్యక్రమం మతసామరాసానికి ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వ్యక్తిత్వ వికాసా నిపుణులు, ముస్లిం మత ప్రబోధకులు సిరాజ్ ఉర్ రెహమాన్, అల్లమా అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం మైనార్టీల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట వేశారని చెప్పారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడ్డ ముస్లింలను గత పది సంవత్సరాల కాలంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో గంగ జమున తహజీబ్ సంస్కృతికి పెద్దపీట వేయడంతో పాటు, మతసామరస్యం వెల్లివిరిసిందన్నారు. వ్యక్తిత్వ వికాసా నిపుణులు, ముస్లిం మత ప్రబోధకులు సిరాజ్ ఉర్ రెహమాన్, అల్లమా అహ్మద్ మాట్లాడుతూ..పటాన్ చెరు నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను ఒక్క తాటిపై నిలిపి వారి అభివృద్ధికి కృషి చేస్తున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే జిఎంఆర్ అని కొనియాడారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, మైనార్టీలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# భువనగిరి గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే

- తొర్రూరులో బీఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని, అసెంబ్లీ ఎలక్షన్ల సమయంలో చేసిన తప్పు మరోసారి చేసేందుకు తెలంగాణ ప్రజానీకం సిద్ధంగా లేరని రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపును కాంక్షిస్తూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరులో ఆ పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. క్యామ మల్లేష్ కే ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వంగేటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు అలవి కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారం చేపట్టిందని, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ బొక్కాబోర్ల పడటం తథ్యమని అన్నారు.

భువనగిరి గడ్డపై బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలనుంచి బీ ఆర్ ఎస్ పార్టీకి విశేష స్పందన లభిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎం. యాదయ్య, టి. బాలకృష్ణ, మాజీ వార్డు మెంబర్ శ్రీరాములు, ఎం. భాష, ఎం. శ్రీశైలం, ఎ. వెంకటేష్, బి. వెంకటేష్, ఎన్. నాగరాజు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం దృష్టికి లారీ యజమానుల సమస్యలు

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు

**కోదాడ, విశాలభారతి:** లారీ యజమానులు సమస్యలు పరిష్కరించాలంటూ తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిన తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సింగిల్ పర్మిట్ విధానం రద్దు చేయడంతో పాటు భారీగా పెంచిన ఫిట్నెస్ చార్జీలు తగ్గింపు ఇంకా అనేక రకాల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రవాణా రంగంలో ఉన్న లక్షలాది కార్మికులు ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు తీర్మానం చేసినట్లు వారికి తెలిపారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం లారీ యజమానులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు అమలు చేసేందుకు సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ ఆవుల రామారావు, సెక్రటరీ దుర్గాప్రసాద్, ట్రెజరర్ గణేష్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్లు జగన్నాథ రెడ్డి, సలీం, సాదిక్ భాయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



# పిడుగు పడి 48 గొర్రెలు మృత్యువాత

- సంఘటన స్థలానికి రాజకీయ నాయకులు
- బాధితులను ఆదుకోవాలని కలెక్టర్ కు ఫోన్

**వనపర్తి విశాల భారతి:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో మంగళవారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి హఠాత్తుగా పిడుగు పడి 48 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. తెల్లవారుజామున గొర్రెల కాపరులు జనన సంఘటన చూసి కన్నీరుమున్నిరయ్యారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులతో పాటు జిల్లా నాయకులు కలిసి సంఘటన చేరుకొని పరిశీలించారు. వెంటనే జిల్లా కలెక్టర్ కి ఫోన్ ద్వారా సమాచారం అందించి వారిని ఆదుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ ఆదిత్య రెడ్డి, కన్స్యూమర్ ఫోరం కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సత్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# నిజామాబాద్ పార్లమెంట్ అభివృద్ధి జీవన్ రెడ్డితోనే సాధ్యం

**బాల్కొండ విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ యువ సమ్మేళన కార్యక్రమం బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షుడు నాగేంద్రబాబు, ఆర్మూర్ నియోజకవర్గం యువజన అధ్యక్షుడు శ్రీకాంత్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర యువజన అధ్యక్షుడు శివసేన రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్, యువజన రాష్ట్ర ఇంచార్జ్ సురభి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు యువజన కాంగ్రెస్ నుండి వచ్చినవారే అని తాను కూడా అలాగే వచ్చానని అన్నారు. రాజకియ అనుభవం లేని నాయకులు నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి గురించి మాట్లాడ్డం సరి కాదని అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ అభివృద్ధి జీవన్ రెడ్డితోనే జరుగుతుందన్నారు. దేశంలో నిజమైన ప్రజాపాలన రాహుల్ గాంధీతోనే సాధ్యమన్నారు. బీజేపీ పాలనలో గానీ, బీఆర్ఎస్ పాలనలో గానీ సామాన్యులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని తెలిపారు. 17లోక్‌సభ స్థానాలకు గాను 10 నుండి 12 స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ యువకులు బూత్ స్థాయిలో కష్టపడి బాల్కొండ నుండి జీవన్ రెడ్డికి భారీ మెజారిటీ ఇవ్వాలని అన్నారు. జీవన్ రెడ్డి గెలుపు దేశానికి అవసరమని తెలిపారు. రాష్ట్ర యువజన అధ్యక్షుడు శివసేన రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కథ ముగిసిందని అన్నారు. బిజెపి ఎంపీ అర్వింద్ అనుభవిస్తున్న జీవితం కాంగ్రెస్ పార్టీ బీక్ష అని అన్నారు. అలాంటి వ్యక్తి కాంగ్రెస్ గురించి మాట్లాడ్డం హాస్యాస్ప దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామార్తి గోపి, జిల్లా అధ్యక్షుడు విక్కీ యాదవ్, ఉపాధ్యక్షుడు వాక మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిని గద్దెదించాలంటే ఇండియా కూటమిని గెలిపించాలి

- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపాలకృష్ణ

**వనపర్తి విశాల భారతి:** పేద ప్రజలను అధిక ధరలతో నడ్డి విడుస్తున్న బిజెపి పార్టీని ఓడించి ఇండియా కూటమిని గెలిపిస్తేనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపాలకృష్ణ అన్నారు. సిపిఐ వనపర్తి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరా కాలనీ గాంధీనగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ టౌన్ కార్యదర్శి జె రమేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపాలకృష్ణ, జె చంద్రయ్యలు మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి పేద ప్రజలపై అధిక పన్నులు అధిక ధరలు మోపి పేద ప్రజలను నడ్డి విరిచిందని ఆరోపించారు. పేద ప్రజలపై ధరల భారం మోపిన బిజెపి ప్రభుత్వం గద్దెదించాలంటే కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావాలని అన్నారు. బీజేపీ ఇస్తామన్న 20 కోట్ల ఉద్యోగాలు మాయమయ్యాయని వారు ఎద్దేవా చేశారు. బీజేపీ మతతత్వ విద్వేషాలతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే కుట్ర చేస్తుందని ఆరోపించారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా బిజెపికి బీ టీంగా పనిచేస్తుందని ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లో కేంద్ర బిజెపికి మరియు బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ సహాయ కార్యదర్శి కె. కురుమయ్య, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇవాళ సాయంత్రంలోగా ఓటు వినియోగించుకోవాలి




**వనపర్తి విశాల భారతి:** ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు మే 8వ తేదీన సాయంత్రం 5 గంటల లోపు ఐ.డి. ఒ.సి లోని ఫేసిలీటేశన్ సెంటర్ లో ఓటు వేయాలని ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి యం.నగేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలట్ కోసం ఇదివరకే ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు ఇవాళ సాయంత్రంలోగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తప్ప పోలింగ్ కేంద్రంలో ఓటు వేసుకోడానికి వీలు లేదని అందువల్ల బుధవారం సాయంత్రం లోగా తమ ఓటును తప్పకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఫేసిలిటేశన్ సెంటర్ లో వినియోగించు కోవాలని తెలిపారు. ఇందుకు సంబధిత ఉద్యోగికి ఒక రోజు ప్రత్యేక సెలవు సైతం ఇవ్వడం జరిగిందన్నారు.



# అభివృద్ధిని చూసి ఓటేయండి

**భీమదేవరపల్లి విశాల భారతి** బీఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ కుమార్ ను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సురేందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు చెప్పిందొకటి అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తుందొకటన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న ఆపార్టీ ఇచ్చిన హామీ లను నెరవేర్చడంతో పూర్తి విఫలమైందన్నారు. మరోవైపు బీఆర్ఎస్ కు ప్రజల్లో ఆదరణ మరింతగా పెరిగించన్నారు. ఈ ప్రచారంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పూలు మహేందర్, మేకల సమ్మయ్య, రాగం రమేష్, రాజు, రజనీకాంత్, వేల్పుల ప్రతాప్, శ్రీనాథ్, పవన్, లక్కీ, నిరంజన్ తాటి దారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన కేశ్వాపురం పిఏసిఎస్ చైర్మన్

**నడిగూడెం, విశాలభారతి:** మండలంలోని కాగిత రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కేశవాపురం గ్రామానికి చెందిన గోసుల రాజేష్ మంగళవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి నాయకులు పుల్లయ్య ఉపేందర్ అర్జున్ రావు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# వంశీ చంద్ రెడ్డిని గెలిపించుకుందాం

- బీఆర్ఎస్ పార్టీ ఖేల్ కతం
- బి ఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు

**కల్వకుర్తి, విశాలభారతి** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సబ్బండ వర్గాలకు మేలు జరుగుతుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలన్నింటికీ సమన్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పాలమూరు నుంచి బరిలో నిలిచిన చల్లా వంశీ రెడ్డిని బంపర్ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. ఊరుకొండ మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, ధ్యాప నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ .. వంశీచందర్ రెడ్డి గెలిస్తే పాలమూరు జిల్లా సమున్నత అభివృద్ధి చెందుతుందని ప్రస్తుత ఎన్నికల్లో కేంద్రంలో బిజెపిని ఓడించి ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం కృషిచేయునట్లు తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వంలో బడ వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు కంపెనీలకు చెందిన యజమానులను పెంచి పోషించడం లక్షల కోట్ల వ్యాపారాలు పేరుతో డబ్బు సంపాదించుకునేందుకు మార్గం సుగమం చేయడం జరిగిందని విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పూర్తిగా విఫలమయ్యారని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మేలు జరుగుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించడం జరిగిందని తెలిపారు.



# ప్రతి ఇంటా సంక్షేమం,సంతోషం కాంగ్రెస్ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ జెండా ప్రజలకు అండా
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్న శేరిలింగంపల్లి ప్రజానీకం,చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కోరారు. మంగళవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్,హరిజన బస్తి,సాయి నగర్ తండా,గుట్టల బేగంపేట,వడ్డెర బస్తీలో ఇంటింటికి ప్రచారంలో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి వి.జగదీశ్వర్ గౌడ్ ప్రచారాన్ని విస్తృతం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. మియాపూర్ నుండి రామచంద్రపురం వరకు మెట్రో రైలు తెచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని,రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10 లక్షలు,మహిళలకు రూ.500 లకే సిలిండర్,ఆడబిడ్డలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు,తెలంగాణ పేదలకు 4 లక్షల ఇళ్ళు,తెలంగాణ నిరుద్యోగులకు 3 నెలల్లో 30వేళ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిదని అన్నారు.మీ అందరి సహకారంతో చేవెళ్ల నుండి రంజిత్ రెడ్డి కి లక్ష మెజారిటీ ఖాయంగా అందించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,డివిజన్ నాయకులు,మహిళలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలువురికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ.2లక్షల 20 వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను బాధిత కుటుంబాలకి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మంగళవారం ఆయన నివాసంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద బడుగు బలహీన వర్గాలకు వరం లాంటిదని,ఆపదలో ఉన్నవారికి అపన హస్తంలా ఆదుకుంటుందని తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి ఎన్టీఆర్ నగర్ కి చెందిన సోహైల్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన నిధులను చెక్కు రూపేణా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివరావు, కాశినాథ్ యాదవ్,చిన్నోళ్ల శ్రీనివాస్, నవాజ్, కటిక రవి,ఆరవ రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.



# మధన్న కోసం..రాంబాబు పాట

- సిడిని ఆవిష్కరించిన నీలం మధు

**పటాన్ చెరు,విశాలభారతి:** యువనేత నీలం మదన్న కోసం.. పాటమ్మతోనే ప్రాణమా ఫేం రాంబాబు పాడిన పాట సీడీని ఎంపీ అభ్యర్థి నీలం ముదిరాజ్ రిలీజ్ చేశారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ రోడ్ షోలో ఎంపీ అభ్యర్థి పాటను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూముకుంట నరసింహారెడ్డి, ఎలక్షన్ రెడ్డి, ఆంక్షారెడ్డి, భూమన్న ప్రభు, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



# కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

- హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కు కానుక ఇద్దామని హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని మిత్రా హిల్స్, ప్రశాంత్ నగర్,ఏఎస్ రాజు నగర్ కాలనీలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారంలో హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని మిత్రా హిల్స్, ప్రశాంత్ నగర్, ఏఎస్ రాజు నగర్ లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రం అందించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో పేదల, అభివృద్ధి,సంక్షేమ,పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చి 5 నెలలు గడిచినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పూర్తిస్థాయి మద్దతు కాసాని జ్ఞానేశ్వర్ కి వుండాలని,అన్ని విధాలుగా అండగా ఉండి మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాసాని జ్ఞానేశ్వర్ ను అఖండ మెజారిటీతో గెలిపించుకొని కేసీఆర్ కి కానుక గా ఇద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చేవెళ్ల గడ్డపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు తథ్యం

- మారబోయిన రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** దేశంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో నరేంద్ర మోడీ నిలిచిపోయారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారబోయిన రవి కుమార్ యాదవ్ అన్నారు. చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా మంగళవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో వెంకటేశ్వర్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి వివరిస్తూ ఓటరును ఆకర్షిస్తున్నారు.దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోతున్న నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. అటు నరేంద్ర మోడీ ఇటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి లాంటి అవినీతి ఆరోపణలు లేకుండా క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకులని ఆదరించాలని కోరారు. అలాంటి వారే నిస్వార్థంతో ప్రజాసేవ చేస్తారని ఆయన తెలిపారు. మే 13న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలివచ్చి పోలింగ్లో పాల్గొనాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి రెండు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని రవి కుమార్ యాదవ్ కోరారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యులు రవీందరావు,డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు, శంకరయ్య, శ్రీహరి యాదవ్, గోపాల్ రావు, మనోజ్ , రేపాన్ రాజు, లక్ష్మణ్, తిమ్మయ్య, భాస్కర్ గౌడ్ ,సాయి, భాస్కర్ రెడ్డి, స్రవంతి ,లలితా రెడ్డి , కవిత, మమత , జయశ్రీ, రేణుక, కళ్యాణ్, బంటి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా

www.vishalabharati.com
epaper:vishalabharati.com

8

బుధవారం,
08.05.2024
హైదరాబాద్

vishalabharathi Telugu Daily



# తెలుగు సినిమా 90 ఏళ్ల వేడుక - నవతిహి ఉత్సవం 2024

తెలుగు చిత్ర సీమ 90 ఏళ్ల ప్రయాణాన్ని ఘనంగా నిర్వహించేందుకు మలేషియా గర్వంగా సిద్ధమైంది. ఇది 90 ఏళ్ల తెలుగు సినిమా వారసత్వానికి సంబంధించిన గొప్ప వేడుక కానుంది. మన తెలుగు సినిమా ప్రయాణం 1932లో ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమం మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (MAA) ప్రెసిడెంట్ విష్ణు మంచు ఆధ్వర్యంలో ఘనంగా జరగనుంది. కౌలాలంపూర్‌లోని బుకిట్ జలీల్‌లోని ప్రతిష్ఠాత్మక నేషనల్ స్టేడియంలో జూలై 20, 2024న ఈ వేడుకని ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ వేడుకలో సినిమా రంగానికి చెందిన అతిరథులు ఎందరో హాజరు కానున్నారు. ఈ వేడుక యొక్క ప్రాముఖ్యతను వివరిస్తు మరియు ఈ కార్యక్రమానికి ప్రోత్సాహకరంగా నిలుస్తున్న భాగస్వామ్యులను అందరినీ పరిచయం చేస్తూ సన్‌వే పిరమిడ్, సన్‌వే రిసార్ట్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన లాంచ్, ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగాయి. మూడు దేశాల నుండి వచ్చిన ప్రతిపాదనలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, ఈ ప్రతిష్టాత్మకమైన ఈవెంట్‌ను మలేషియాలో నిర్వహించడం ఉత్తమమని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం అంతర్జాతీయ సాంస్కృతిక సమావేశాలకు అగ్రశ్రేణి వేదికగా తన సామర్థ్యాలను ప్రదర్శించడానికి మలేషియా నిబద్ధతను నొక్కి చెబుతుంది. మలేషియా టూరిజం , మా (MAA), స్థానిక ఈవెంట్ ఆర్గనైజర్ MC ఎంటర్‌టైన్‌మెంట్‌తో భాగస్వామ్యంతో, ఈ గ్లోబల్ వేడుకను ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ ఈవెంట్ కోసం మలేషియా పర్యాటక శాఖ, విమానయాన సంస్థలు, హోటళ్లతో కలిసి ఆకర్షణీయమైన ధరలను అందిస్తోంది. అందరికీ ఆతిథ్యం, చిరస్మరణీయ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ప్రయత్నాలు విజిట్ మలేషియా ఇయర్ 2026కి ముందు మలేషియాను ప్రధాన టూరిస్ట్ ప్లేస్‌గా, పర్యాటక గమ్యస్థానంగా ప్రచారం చేయడానికి విస్తృత వ్యూహంలో భాగంగా ఉన్నాయి. నవతిహి ఉత్సవం 2024 కేవలం సినిమా విజయాల వేడుక మాత్రమే కాదు. మలేషియా ప్రజలు, తెలుగు మాట్లాడే వర్గాల మధ్య పరస్పర అవగాహన, గౌరవాన్ని పెంపొందించే సాంస్కృతిక మార్పిడికి చిహ్నంగా ఈ ఈవెంట్ జరగనుంది

# 'మాయవన్' నుంచి ప్యాక్డ్ ఫస్ట్ లుక్ విడుదల

హీరో సందీప్ కిషన్, క్రియేటివ్ డైరెక్టర్ సివి కుమార్ వారి కాంబినేషన్‌లో వచ్చిన సెన్సేషనల్ హిట్ ప్రాజెక్ట్ జెడ్ తర్వాత సెకండ్ పార్ట్ కోసం మరోసారి చేతులు కలిపారు. 'మాయవన్' అనే టైటిల్ తో రూపొందుతున్న ఈ సీక్వెల్ ను ఎకె ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై రాంబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ నేపధ్యంలో రూపొందే ఈ చిత్రాన్ని అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పిస్తోంది. కిషోర్ గరికిపాటి (జికె) ఎగ్జిక్యూటివ్ నిర్మాత. ఈ రోజు సందీప్ కిషన్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ పవర్ ప్యాక్డ్ ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. సందీప్ కిషన్ ఒక పిడికిలిని బిగించి మరో చేతిలో సూపర్ పవర్ వెపన్ తో ఇంటెన్స్ గా చూస్తున్న ఫస్ట్ లుక్ మైండ్ బ్లోయింగ్ గా వుంది. ఈ ఎక్సయిటింగ్ ఫస్ట్ లుక్ సినిమాపై చాలా క్యూరియాసిటినీ పెంచింది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు, సాహో ఫేమ్ నీల్ నితిన్ ముఖేష్‌ను కీలక పాత్రలో నటిస్తున్నారు. సందీప్ కిషన్ సరసన ఆకాంక్ష రంజన్ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.



# ఇంద్రజ కూతురు అతిలోక సుందరి

దేవలోకంలో ఇంద్రజ ఏం చేస్తూ ఉంటుందో? భూలోకంలో జగదేక వీరుడితో సీక్వెల్ గురించి ఆలోచిస్తోందో ఏమో కానీ, ఇదిగో ఇక్కడ తన కుమార్తె అందుకు ప్రిపరేషన్ సాగిస్తోందనే అర్థమవుతోంది. ఇంద్రజ తన కుమార్తెను సీక్వెల్ కి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చినట్టే కనిపిస్తోంది. మగధీరుడి సరసన అతిలోక సుందరి 2 రెడీ అవుతోంది. తాజాగా జాన్వీ కపూర్ కొత్త లుక్ చూశాక అభిమానుల ఫీలింగ్స్ ఇవి. జాన్వీ కపూర్ స్పెషల్ ఫోటోషూట్ లో దేవకన్యలా ఉందంటూ మురిసిపోతున్నారు ఫ్యాన్స్. జగదేక వీరుడు అతిలోక సుందరి చిత్రంలో శ్రీదేవి ఎంత అందంగా కనిపించిందో జాన్వీ కూడా అంతే అందంగా కనిపిస్తోందని కాంప్లిమెంట్లు ఇస్తున్నారు. ఈ స్పెషల్ డిజైనర్ డ్రెస్ నిజంగా జాన్వీ అందాన్ని పదింతలు పెంచింది. దేవకన్యనే తలపిస్తోంది. ఇంద్రుని కుమార్తె ఇంద్రజ బ్లెస్సింగ్స్ అందుకుని జాన్వీ ఇప్పుడు సీక్వెల్ డ్రీమ్ ని ఫుల్ ఫిల్ చేస్తుందనే ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇటీవలే బుచ్చిబాబుతో సినిమా లాంచ్ వేడుకలో యాధృచ్ఛికంగానే రామ్ చరణ్ `జగదేక వీరుడు అతిలోక సుందరి` సీక్వెల్ గురించి ప్రస్థావించారు. జాన్వీతో కలిసి నటిస్తే బ్లాక్ బస్టర్ సీక్వెల్ చేయాలని అభిమానులు కోరుకుంటారని చరణ్ అన్నారు. భవిష్యత్‌లో అలాంటి స్క్రిప్టు రెడీ అయితే దానిలో నటించేందుకు సిద్ధమేనని సిగ్నల్ ఇచ్చాడు. జాన్వీ నటిగా షైన్ అయింది. రోజురోజుకు పరిణతి చెందిన నటిగా అద్భుత నటప్రదర్శనతో మెప్పిస్తోంది. టాలీవుడ్ లో ఎన్టీఆర్, చరణ్ లాంటి అగ్ర హీరోల సరసన బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటించేస్తోంది. ఇలాంటి సమయంలో జగదేక వీరుడు అతిలోక సుందరి సీక్వెల్ లో నటించే ఛాన్స్ వస్తే అది తన కెరీర్ నే మలుపు తిప్పేస్తుందనడంలో సందేహం లేదు. మామ్ శ్రీదేవి ఇంద్రజగా అద్భుతంగా అభినయించింది. దానికి కొనసాగింపు పాత్రలో జాన్వీ కనిపించే వీలుంటుంది. కానీ టైమ్ రావాలి. దాని కోసం అభిమానులు ఇంకొంతకాలం వేచి చూడాల్సి ఉంది. జస్ట్ వెయిట్.



# 'స్వయంభూ' 12 రోజుల ఎపిక్ యాక్షన్ ఎపిసోడ్ కి 8 కోట్లు

కార్తికేయ 2తో దేశవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకున్న నిఖిల్ మరో క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'స్వయంభూ'తో వస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో నిఖిల్ 20వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నిఖిల్ లెజెండరీ వారియర్ పాత్రలో కనిపించనున్నారు. నిఖిల్ తనపాత్ర కోసం ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్ , గుర్రపు స్వారీలో ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ పతాకంపై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అత్యున్నత సాంకేతిక, నిర్మాణ ప్రమాణాలతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం, టీమ్ ప్రముఖ తారాగణంతో ఎపిక్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తోంది. వియత్నామీస్ ఫైటర్స్‌తో సహా 700 మంది ఆర్టిస్టులపై 12 రోజుల పాటు చిత్రీకరించనున్న ఈ ఎపిసోడ్‌లో నిఖిల్ అద్భుతమైన స్టంట్స్ చేయనున్నారు. రెండు మ్యాసీవ్ సెట్లలో ప్రతిష్ఠాత్మకంగా వార్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నారు. ఈ ఒక్క ఎపిసోడ్‌కి మేకర్స్ రూ.8 కోట్లు చేస్తున్నారు. 'స్వయంభూ'లోని మెయిన్ హైలెట్స్ లో ఈ యాక్షన్ ఎపిసోడ్ ఒకటి. ఈ యాక్షన్ ఎపిసోడ్ బిగ్ స్క్రీన్ పై గొప్ప అనుభూతిని కలిగించనుంది. వర్కింగ్ స్టిల్‌లో నిఖిల్ మజిల్డ్ ఫిజిక్ తో బీస్ట్ మోడ్ లో ఫైటింగ్ రింగ్‌లోకి దిగుతున్నట్లుగా కనిపించారు. ఈ పాత్ర కోసం పూర్తిగా మేకోవర్ అయిన నిఖిల్ ఒక లెజెండరీ యోధుడిగా కనిపిస్తారు. సెటప్, భారీ జనసమూహం ఫైట్ సీక్వెన్స్ గ్రాండియర్ ని సూచిస్తున్నాయి.





# 1905 గం.లు.. 163 మంది డిజైన్ చేసిన చీర!

మెట్ గాలా 2024 ఈవెంట్ కన్నులపండుగను తలపిస్తోంది. ఈ వేదికపై బాలీవుడ్ అందగత్తెలు తళుకుబెళుకుల ప్రదర్శన చర్చగా మారింది. తాజా ఈవెంట్లో ఆర్.ఆర్.ఆర్ సీత ఆలియా భట్ ఎంతో అందంగా ముస్తాబై ప్రత్యక్షమైంది. ఈ వేడుక కోసం ఆలియా ఎంపిక చేసుకున్న ఆ స్పెషల్ డిజైనర్ చీరపైనే అతిథుల కళ్లన్నీ. అంతగా ఆ చీరలో ఏం ప్రత్యేకత ఉంది? అంటే.. వివరాల్లోకి వెళ్లాలి. అందాల ఆలియా భట్ ఇటీవల వరుస ఫోటోషూట్లతో అభిమానులకు ట్రీటిస్తోంది. తాజాగా మెట్ గాలా ఈవెంట్లో ఆలియా స్టన్నర్ లుక్ తో మైమరిపించింది. అందమైన ఫ్లోరల్ శారీ.. షోల్డర్ లెస్ టాప్ లో ఆలియా స్టైలిస్తూ దర్శనమిచ్చింది. న్యూయార్క్ స్కైలైన్‌ను తాకే తీరుగా రూపొందించిన ఈ సిల్హౌట్ స్నాప్‌షాట్ లను ఆలియా షేర్ చేసింది. `మెట్ సెట్ గో` అని ఆటపట్టించే క్యాప్షన్‌తో ఈ పోస్ట్ ని షేర్ చేయగా ఫోటోలు వైరల్ గా మారాయి. మెట్ గాలా ఫ్యాషన్ కోలాహలంలో చీరలో కనిపించి భారతీయులను ఆనందంతో ఉక్కిరిబిక్కిరి చేసింది ఆలియా. భారతదేశంలో అత్యంత భారీ ఫాలోయింగ్ ఉన్న డిజైనర్లలో ఒకరైన సబ్యసాచి ముఖర్జీ రూపొందించబడిన చీర ఇది. ఈ అద్భుతమైన చీరను సిద్ధం చేసేందుకు 1,905 పనిగంటలు.. 163 మంది కళాకారుల నైపుణ్యం అవసరమైంది. వోగ్ హోస్ట్‌లతో తన చిట్-చాట్‌లో, అలియా ఈ వస్త్రం తాలూకా వివరాలను వెల్లడించింది. పల్లుతో పాటు క్లిష్టమైన పూల ఎంబ్రాయిడరీ క్యాస్కేడింగ్ కి ఈ చీర డిజైన్ లో ప్రాధాన్యతనిచ్చారు. మెట్ గాలాలో అలియా ఉనికి ప్రపంచ స్టైల్ ఐకాన్ హోదాను ప్రతిబింబించింది. బాలీవుడ్ తారలు చీరను గ్లోబల్ ఫ్యాషన్ స్టేజ్‌కి ఎలివేట్ చేశారు. సాంప్రదాయ సొబగులను సమకాలీన ఫ్లెయిర్‌తో సజావుగా మిళితం చేశారనడంలో సందేహం లేదు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్, మెట్ గాలా సహా లాక్మే ఫ్యాషన్ వీక్ వంటి చోట్ల అంతర్జాతీయ వీక్షకులను మన దేశ చీర కట్టు సంస్కృతి ఆకర్షించింది. బాలీవుడ్ ప్రముఖులు ప్రపంచవ్యాప్త ప్రేక్షకులకు చీర లో అందాన్ని ప్రత్యేకతను పరిచయం చేసారు. ప్రియాంక చోప్రా, సోనమ్ కపూర్, దీపిక పదుకొనే వంటి కథానాయికలు గ్లోబల్ వేదికలపై చీర అందాన్ని ఆవిష్కృతం చేసారు. ఇదే వరుసలో ఆలియా భట్ కూడా తనవంతు ప్రయత్నాలు చేస్తోంది.

# 'ప్రతినిధి 2' సెన్సార్ పూర్తి



హీరో నారా రోహిత్ 'ప్రతినిధి 2'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రముఖ జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తపు ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. వానరా ఎంటర్టైన్మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్లపై కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని నిర్మించారు. తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ చిత్రానికి యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. మే 10న 'ప్రతినిధి 2' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రతినిధి 2 మూవీ టీజర్, ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. గతంలో ఒక మాస్ పాటను విడుదల చేసారు, ఈ పాటలో రోహిత్ జీవితం గురించి జ్ఞానాన్ని ఇస్తున్నట్లు కనిపించారు. రెండవ పాట జర్నలిస్ట్ గీతం, కృష్ణకాంత్ ఆలోచింపజేసే సాహిత్యం ఇవ్వగా స్వరాగ్ కీర్తన్, జయంత్ పాడిన పాట ఇన్స్టంట్ హిట్ అయ్యింది. ప్రతినిధి 2 ప్రతినిధి సిరీస్ నుండి రెండవ ఫ్రాంచైజీ. ఈ సినిమాలో నారా రోహిత్ నిజాయితీ గల న్యూస్ రిపోర్టర్ పాత్రలో కనిపించనున్నాడు. సిరీ లెల్లా కథానాయికగా నటిస్తుండగా, దినేష్ తేజ్, సప్తగిరి, జిషు సేన్‌గుప్తా, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. నాని చమిడిశెట్టి కెమరా మెన్. యువ సంగీత సంచలనం మహతి స్వర సాగర్ మ్యూజిక్ అందించారు. రవితేజ గిరిజాల ఎడిటర్, కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్. 'ప్రతినిధి 2' సెన్సార్ పూర్తి యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చిన సెన్సార్ బోర్డ్ మే 10న వరల్డ్ వైడ్ థియేట్రికల్ రిలీజ్ హీరో నారా రోహిత్ 'ప్రతినిధి 2'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రముఖ జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తపు ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. వానరా ఎంటర్టైన్మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్లపై కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని నిర్మించారు. తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ చిత్రానికి యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. మే 10న 'ప్రతినిధి 2' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రతినిధి 2 మూవీ టీజర్, ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.

# 'కమిటీ కుర్రోళ్ళు' నుంచి పాట విడుదల

ఎన్నికల సమయం దగ్గర పడుతుంది.. రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభ పెట్టటానికి ఎన్ని మార్గాలున్నాయో అన్నింటినీ అన్వేషిస్తున్నాయి. ఓట్లను డబ్బులతో కొంటున్నారు.. మందు, చీరలిచ్చి ఓటర్లను తమ వైపు తిప్పకోవటానికి ప్రయత్నిస్తున్నారు. ఇది తప్పు.. ఓట్లను కొనేసి తర్వాతే ప్రజలకు మంచి చేయని రాజకీయ నాయకులను నమ్మొద్దంటూ.. గొర్రెల్లా కాకుండా మనిషిలా ఆలోచించి ఓటు వేయాలంటూ చెబుతున్నారు 'కమిటీ కుర్రోళ్ళు'. అది కూడా మాటగా కాదండోయ్.. చక్కటి పాట రూపంలో. 'గొర్రెలా..' అంటూ సాగే ఈ పాటను అనుదీప్ దేవ్ సంగీత సారథ్యంలో నాగ్ అర్జున్ రెడ్డి రాశారు. అనుదీప్ దేవ్, వినాయక్, అఖిల్ చంద్ర, హర్షవర్ధన్ చావలి, ఆదిత్య భీమతాటి, సింధూజ శ్రీనివాసన్, మనీషా పండ్రాంకి, అర్జున్ విజయ్ పాడారు. జయప్రకాష్ నారాయణ 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాలోని 'గొర్రెలా..' అనే పాటను విడుదల చేశారు. నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందుతోన్న చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. యదు వంశీ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి మంగళవారం 'గొర్రెలా...' అనే సాంగ్‌ను జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా విడుదలైంది. ఈ సందర్భంగా... జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ""కమిటీ కుర్రోళ్ళు' చిత్రంలో 'గొర్రెలా..' అనే పాట పెట్టి ఉర్రుతలూగించారు. అలాగే యువతను ఆలోచింపచేశారు. దేశ భవిష్యత్తును కాపాడాలంటే యువతలో సరైన ఆలోచన ఉండాలి. దాన్ని దృష్టిలో పెట్టుకుని రేసీగా, ఉత్సాహంగా, ఆలోచనాత్మకంగా చక్కటి పాటను చిత్రీకరించారు. నిర్మాత నిహారికగారిని, డైరెక్టర్ వంశీగారిని, పాట రాసిన నాగార్జున, మ్యూజిక్ డైరెక్టర్ అనుదీప్‌లను ఈ సందర్భంగా మనసారా అభినందిస్తున్నాను. భవిష్యత్తు గురించి ఆలోచించి ఓటు వేయాలని యువత సహా అందరినీ కోరుతున్నాను. మీకు సేవ చేయటం కోసం డబ్బులిచ్చేవాడు మిమ్మల్ని బలి తీసుకుంటున్నాడు. యువతలో ఓటు వేయటంలో మార్పు రావాలి. నిరాశ వద్దు.. ఆత్మ విశ్వాసంతో ముందుకు కదలాలి. కులాన్ని, వర్గాన్ని పక్కకు పెట్టి, మన బతుకులు గురించి ఆలోచించాలని కోరుతున్నాను. మరోసారి 'కమిటీ కుర్రోళ్ళు' టీమ్‌ను అభినందిస్తున్నాను" అన్నారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.